స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 41 | మంగళవారం, 30 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 41 | TUESDAY, JUNE 30, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## ఫ్రాన్స్‌తో పర్యాటక, సాంస్కృతిక బంధం బలోపేతం

- ఫ్రెంచ్ పర్యాటకులకు చేరువగా తెలంగాణ పర్యాటక రంగం
- సాంస్కృతిక మార్పిడి ద్వారానే పర్యాటకం, పెట్టుబడులకు ఊతం
- మంత్రి జూపల్లిని కలిసిన ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్

2





## నేడు రైతుల ఖాతాల్లోకి

# రైతు భరోసా!

## 73.32 లక్షల మంది ఖాతాల్లో నిధులు

- హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక నుంచే నిధులు విడుదల చేయనున్న సిఎం రేవంత్ రెడ్డి
- ఇప్పటికే రెండు విడతల్లో రైతుల ఖాతాల్లో రూ.2,482 కోట్లు జమ
- వ్యవసాయ రంగం బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు
- భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం రైతు ఆశీర్వాద సభ రద్దు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్, జూన్ 29 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత తీపి కబురు అందించింది. ఎప్పుడెప్పుడా అని రైతాంగం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న 'రైతు భరోసా' పెట్టుబడి సాయం నిధుల విడుదలకు ఎట్టకేలకు సర్వం సిద్ధమైంది. ఇప్పటికే రెండు విడతల్లో రైతుల ఖాతాల్లో రూ.2,482 కోట్లు జమ చేసిన ప్రభుత్వం.. మూడో విడత లో మొత్తం 73.32 లక్షల మంది రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని ఇవాళ సాయంత్రం సిఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని శిల్పకలా వేదికగా స్వయంగా బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి ఈ నిధులను నేరుగా జమ చేయనున్నారు. వాస్తవానికి మంగళవారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో భారీ ఎత్తున రైతు బహిరంగ సభ నిర్వహించి, అక్కడి నుంచే ఈ పథకాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం అన్ని మిగతా 2లో..

## 2028లో డబుల్ ఇంజిన్ సర్కార్ ఖాయం

- వికసిత్ భారత్ నిర్మాణంలో యువతే కీలక శక్తి
- రాజకీయాల్లో సహనం, క్రమశిక్షణ, దీర్ఘకాలిక దృక్పథం అవసరం
- వీబీఐటీలో వికసిత్ భారత్ స్టూడెంట్స్ కాంక్లెవ్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్
- పోరాటాలు, ఆత్మగౌరవం, త్యాగాలకు ప్రతీక వరంగల్
- 2028లో డబుల్ ఇంజిన్ సర్కార్ ఖాయం
- వరంగల్ బిడ్డ పీవీ నరసింహారావుకు కాంగ్రెస్ సముచిత గౌరవం ఇవ్వలేదు
- కానీ.. బీజేపీ భారతరత్నతో గౌరవించింది..
- హన్మకొండ బిజెపి బూత్ అధ్యక్షుల భేటీలో నబీన్

2 లో..



## జీ రామ్ జీని ఉపసంహరించాలి

- కేంద్రం సహకరిస్తేనే రాష్టాలు అభివృద్ధి సాధ్యం
- పాత విధానంలోనే 75 శాతం కాంపోనెంటట్ కొనసాగించాలి
- 60:40 నిధుల విధానంపై తెలంగాణకు తీవ్ర అభ్యంతరాలు
- అభ్యంతరాలపై కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు వినతి
- ఢిల్లీలో గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతస్థాయి సమావేశంలో సీతక్క స్పష్టీకరణ

2 లో..

## సంక్షేమం మెచ్చి.. కరుణించిన వరుణుడు

- ఖమ్మంలో నేటి 'రైతు ఆశీర్వాద' సభ వాయిదా
- 'రైతు భరోసా' పంపిణీ తరువాత సభ తేదీ ప్రకటిస్తాం
- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం/చింతకాని, జూన్ 29 (వార్త వేదిక సూర్య):

ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ, ప్రజా కార్యక్రమాలను మెచ్చి వరణ దేవుడు కూడా కరుణించడాని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భారీ వర్షాల కారణంగా ఈ నెల 30న తలపెట్టిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల సభా ప్రాంగణం అంతా బురదమయంగా మారిందని ఆయన చెప్పుకొచ్చారు. ఈ కారణం వల్ల రైతులకి ప్రజలకి కాంగ్రెస్ కార్యకర్తలకి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు రాకూడదన్న ఉద్దేశంతోనే సభ నిర్వహణలో మార్పులు చేసినట్లు ఆయన చెప్పుకుచ్చారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో మిగతా 2లో..



## 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

- ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుకు సంబంధించి ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను ప్రకటించారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్‌కు, భారత స్వాతంత్య్ర శతవార్షికోత్సవం జరిగే 2047 నాటికి 3 ట్రిలియన్‌కు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల ఒక జాతీయ ఆంగ్ల పత్రిక వీడియో మిగతా 2లో..


# హరీశ్‌కు పిచ్చెక్కింది!

- ప్రజలు ఐదేళ్లకు తీర్పునిచ్చారు అసెంబ్లీ ఎందుకు రద్దు చేయాలి?
- బిజేపీది ఆశకాదు.. అత్యాశ..
- మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ తెలంగాణ భవితకు పునాది
- ప్రాజెక్టుతో ఎవరికీ అన్యాయం జరగనియ్యం
- అభివృద్ధి, మానవీయత రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకు సాగుతాం
- మూసీ భూసేకర, పునరావాసంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష



హైదరాబాద్, జూన్ 29 (వార్త వేదిక సూర్య):

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతున్న తీరుచూస్తుంటే ఆయనకు మెంటల్ బ్యాలెన్స్ తప్పిందనే అనుమానం కలుగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో తనను కలిసిన విడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ దమ్ముంటే అసెంబ్లీని రద్దు చేయాలన్న హరీష్ రావు వ్యాఖ్యలపై పై విధంగా స్పందించారు. తెలంగాణ ప్రజానీకం మాకు ఐదేళ్లకు అధికారమిచ్చారు. రెండున్నరేళ్లకే ఎందుకు అసెంబ్లీని రద్దు చేస్తాం. ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. గడచిన రెండున్నర సంవత్సరాలలో జరిగిన ప్రతి ఎన్నికల్లోనూ ప్రజల తీర్పు ఏవిధంగా ఉందో హరీష్‌రావుకు తెలుసు. ఇప్పుడు కొత్తగా వచ్చే తీర్పు ఏముంది? రెండుకాళ్లు లేని వాడు చూసుకుందాం రా.. అని సవాలు విసిరినట్లే బిఆర్ఎస్ నాయకుల సవాళ్లు ఉంటున్నాయన్నారు. ఈ ప్రభుత్వం చేసే మంచిపనులను జీర్ణించుకోలేక భవిష్యత్తులో అధికారం దక్కదనే ఆవేశం, ఆక్రోశంతో కేటీఆర్ ఉక్రోషాన్ని వెళ్లగక్కుతున్నారు. నా నియోజకవర్గం పాలేరులో కేటీఆర్ విమర్శలు ఇదే కోవలోకి వస్తాయి. బిఆరఎస్ నాయకులు చేసే చిల్లర విమర్శలకు ప్రతిసారీ స్పందించను. ఎప్పుడో ఒకసారి కచ్చితంగా కర్ర కాల్చి వాత పెడతా. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తేనే బాంబులు పేలినట్టుకాదు. ప్రజలు ఛీ కొట్టినా బాంబులు పడ్డట్టే. ఏ వ్యక్తివిదా వ్యక్తిగత కక్షపూరితమైన చర్యలు తీసుకోవాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. తప్పుచేసిన వాళ్ళను జైలులో వేస్తేనే శిక్షించినట్లు కాదు. ప్రతి ఎన్నికల్లో వాళ్లను ఓడించి ప్రజలు శిక్షిస్తూనే ఉన్నారు. తమిళనాడు లాంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో తీసుకురాం. అధికారంలోకి వస్తామని బిజేపీ పగటికలలు కంటోంది. ఆశ ఉండడంలో తప్పులేదు కానీ ఆ పార్టీ అత్యాశకు పోతోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కనీసం డిపాజిట్ రాని పార్టీ అధికారం గురించి ఆశ పడుతోంది. బిజేపీ, బిఆరఎస్ ఒకే తాను ముక్కలు. కాళేశ్వరం అవినీతి, ధర్మల్ పవర్ ఎ'లాంట్ అక్రమాలపై సిబిఐ విచారణ చేయాలని అడిగితే బిజేపీ ఇప్పటివరకు స్పందించలేదు. ఈ సారి రైతు భరోసా నిధులను అనుకున్నదానికంటే రెండు మడు రోజుల ముందే వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో జమచేస్తాం. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల మిగతా 2లో..



## దేశం గర్వించే రాజధానిగా అమరావతి

- హైదరాబాద్ ప్లస్‌గా అమరావతి నిర్మాణం జరగాలి
- రాజధాని నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలి
- ప్రారంభానికి ప్రధాని మోడీకి ఆహ్వానం
- నిర్మాణ సంస్థలతో సిఎం చంద్రబాబు సమీక్ష

6 లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
మంగళవారం
30 జూన్, 2026
సంపుటి: 2 | సంచిక: 41
Follow:

## 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తెలంగాణ ప్రస్తుతం దేశ జీడీపీలో దాదాపు 5శాతం వా టాను అందిస్తోందని, 2047 నాటికి ఈ వా టాను 10?కి రెట్టింపు చేయాలని భావిస్తున్నా మని మంత్రి తెలిపారు. ఈ లక్ష్య సాధనకు పాలన, పరిశ్రమలు, అట్టడుగు స్థాయి ఆర్థిక కార్యకలాపాలలో నూతన సాంకేతికతలను ప్రవేశపెట్టడం కీలకమని ఆయన పేర్కొన్నారు ? ఇందులో రాష్ట్రంలోని 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలు కూడా భా గమని, వీరికి ఈ ఏడాదే రూ. 21,000 కోట్ల రుణాలు అందించామని, ఎన్‌పీఏలు దాదాపు సున్నా స్థాయిలో ఉన్నాయని తెలిపారు. పెట్టుబడిదారుల విశ్వాసానికి రెండు ప్రధాన అంశాలు కారణమని శ్రీధర్ బాబు అన్నారు. రాజకీయ పార్టీలు మారినా కొనసాగుతున్న విధాన స్థిరత్వం, సులభతర వాణిజ్య నిర్వాహణ పెట్టుబడిదారులకు భరోసానిస్తున్నాయని చెప్పారు. సింగిల్ విండో వ్యవస్థ ద్వారా అనుమతులు 21 రోజుల్లోనే మంజూరవుతున్నాయని, ఇప్పుడు సాంకేతికత సహాయంతో మ రింత పారదర్శకత, పెండింగ్ అనుమతుల రి యల్‌టైమ్ ట్రాకింగ్ అందుబాటులోకి వచ్చిం దని వివరించారు. 1950‘70వ దశకాలలో స్థాపించిన సంస్థల ఆధారంగా అభివృద్ధి చెందిన తెలంగాణ రక్షణ, ఏరోస్పేస్ రంగం ఇప్పుడు ఐటీ, ఫార్మా ఎగుమతులను మించి పోయిందని మంత్రి ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఔటర్ రింగ్ రోడ్, రాబోయే రీజినల్ రింగ్ రోడ్, వరంగల్, ఆదిలాబాద్ లలో నిర్మిస్తున్న కొత్త విమానాశ్రయాలు వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ద్వారా జిల్లా కేంద్రాలకు హైదరాబాద్ స్థాయి కనెక్టివిటీని విస్తరించను న్నట్లు తెలిపారు. 30,000 ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నెట్‌జీరో, కాలుష్య రహిత నగరంగా అభివృద్ధి చేయనున్నారు. ఇందులో 200 ఎకరాల్లో ఏఐ సిటీ, గ్రీన్ ఫార్మా యని ట్లు, అన్ని తరగతుల వారికి నివాస ప్రాంతా లు, దేశంలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలో మొదటి యంగ్ ఇండియా స్కిల్స్ యనివర్సిటీ ఉంటాయి. వచ్చే ఐదేళ్ల కోసం రూ. 600 కోట్లు కేటాయించినట్లు, ప్రతి జిల్లాలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రక టించారు. భూమి కొనుగోలు చేయకుండా లీజుకు తీసుకునే విధానాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇది కరోనా మహ మ్మారి సమయంలో దెబ్బతిన్న వారికి పెట్టు బడి సమస్యలను తగ్గిస్తుందని పేర్కొన్నారు. కొత్త పార్క్ స్థలంలో నాలుగో వంతు మహిళా పారిశ్రామికవేత్తలకు కేటాయించనున్నారు. అలాగే, ఆర్థిక సహాయం పొందడంలో, సాంకేతికతను (అందుకోవడంలో ఇబ్బందులు పడుతున్న వారికి సహాయం చేసేందుకు 'ఇండస్ట్రీ హెల్త్ క్లినిక్స్'ను ప్రభుత్వం ప్రారంభించింది. తమ ప్రభుత్వం 'నియంత్రణాధికారిగా కాకుండా సహాయకారిగా' వ్యవహరిస్తుందని శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. అత్యున్నత శ్రేణి మౌలిక సదుపాయాలు, డిజిటల్ సన్నద్ధత, విధాన స్థిరత్వాలు అంతర్జాతీయ పెట్టుబడిదారుల దృష్టిలో తెలంగాణను విభిన్నంగా నిలబెడుతుందని ఆయన అన్నారు.

## భారీగా అటవీ అధికారుల బదిలీలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పలువురు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారులను బదిలీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉత్తర్వులను జారీ చేశారు. బదిలీ అయిన అధికారులు అందరూ తక్షణమే తమ పాత విధులను వదిలి, కొత్తగా కేటాయించిన స్థానాల్లో బాధ్యతలు స్వీకరించాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేశారు. ప్రస్తుతం పోస్టింగ్ కోసం నిరీక్షిస్తున్న వి.ఎస్.ఎన్.వి. ప్రసాద్ అరణ్య భవన్‌లో కీలక బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్‌లోని ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ కార్యాలయంలో ఆయనను కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్రంలోని పలు జిల్లాలకు కొత్త అటవీ అధికారులను కేటాయిస్తూ ప్రభుత్వం బదిలీల జాబితాను విడుదల చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ అధికారిగా ఉన్న జి.కిష్ట గౌడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీ అధికారిగా బదిలీ కాగా, ఆయన స్థానంలో నిజామాబాద్ జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఎఈను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ అధికారిగా నియమించారు. అలాగే మహబూబ్‌నగర్ జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, ఎఈను రంగారెడ్డి జిల్లా అటవీ అధికారిగా బదిలీ చేయగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీ అధికారిగా ఉన్న ఎం. నవీన్ రెడ్డి, ఎఈSను మహబూబ్‌నగర్ జిల్లా అటవీ అధికారిగా నియమించారు. మరోవైపు ఆదిలాబాద్ జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, ఎఈS ను నిజామాబాద్ జిల్లా అటవీ అధికారిగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాల అధికారుల మార్పులతో పాటు ఆదిలాబాద్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్‌గా సేవలందిస్తున్న చిన్న విశ్వనాథ్ భూసారెడ్డికి ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది.

# నేడు ఖాతాల్లోకి ‘రైతు భరోసా’

(మొదటి పేజీ తరువాయి)



ఏర్పాట్లు పూర్తి చేసింది. కానీ, రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఖమ్మం జిల్లాలో సభ నిర్వహణకు వాతావరణం ఏమాత్రం అనుకూలించలేదు. దాంతో రైతులు, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మధిర రైతు సభను ప్రభుత్వం తక్షణమే రద్దు చేసింది.

### శిల్పకళా వేదిక నుండి నిధుల విడుదల

మధిరలో బహిరంగ సభ రద్దయినప్పటికీ, నిధుల విడుదలలో రైతులకు ఎలాంటి ఆలస్యం జరగకూడదని సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా నిశ్చయించారు. ఇందుకోసం ఈ అధికారిక కార్యక్రమాన్ని తక్షణమే హైదరాబాద్‌కు తరలించారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ‘రైతు భరోసా’ సమావేశం ఘనంగా జరగనుంది. ఈ వేదిక నుంచే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి లబ్ధిదారులైన రైతుల అకౌంట్లలోకి నిధులను బదిలీ చేయనున్నారు.అర్హులైన ప్రతి రైతుకూ లబ్ధి.. అన్నదాతల్లో హర్షంరైతు భరోసా నూతన మార్గదర్శకాలపై ప్రభుత్వం సుదీర్ఘంగా కసరత్తు చేసి, ఎలాంటి అవకతవకలు లేకుండా కేవలం అర్హులైన ప్రతి నిజమైన రైతుకూ ఈ ఆర్థిక సహాయం అందేలా పక్కాగా చర్యలు తీసుకుంది. మంగళవారం సాయంత్రం 4 గంటల తర్వాత ముఖ్యమంత్రి కంప్యూటర్ బటన్ నొక్కగానే డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (DBT) పద్ధతిలో రైతుల బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు చేరడం ప్రారంభమవుతుంది. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఫ్రాన్స్‌తో పర్యాటక, సాంస్కృతిక బంధం బలోపేతం

హైదరాబాద్, జూన్ 29 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లావి, డిప్యూటీ కాన్సుల్ పాస్కల్ లోరియో సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ‘ఫ్రాన్స్ మధ్య పర్యాటకం, సంస్కృతి, వారసత్వ పరిరక్షణ, పెట్టుబడులు, ప్రజల మధ్య పరస్పర సంబంధాల బలోపేతంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణకు గొప్ప చారిత్రక, సాంస్కృతిక వారసత్వం ఉందని, హైదరాబాద్ ప్రపంచస్థాయి నగరంగా ఎదుగుతూనే తన సాంస్కృతిక వైభవాన్ని పరిరక్షించుకుంటోందని అన్నారు. తెలంగాణ పర్యాటక విశేషాలను ఫ్రాన్స్‌లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు ఫ్రాన్స్ ప్రభుత్వం, ఫ్రెంచ్ ఎంబసీ, పర్యాటక సంస్థలు భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు. ఇరు ప్రాంతాల మధ్య సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, పరస్పర పర్యటనలను మరింత



విస్తరించాలని సూచించారు. తెలంగాణ‘ఫ్రాన్స్ మధ్య ఉన్న సాంస్కృతిక సారూప్యతలు, వారసత్వ పరిరక్షణ, పర్యాటకాభివృద్ధి అవకాశాలను గుర్తించేందుకు సంయుక్త బృందాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి ప్రతిపాదించారు. దీనివల్ల ఇరు దేశాల మధ్య దీర్ఘకాలిక సహకారానికి బాటలు పడతాయని తెలిపారు. ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లావి మాట్లాడుతూ పర్యాటకం దేశ ఆర్థికాభివృద్ధికి, ఉపాధి కల్పనకు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణకు కీలక రంగమని పేర్కొన్నారు. ప్రపంచం లోనే అత్యధికంగా సందర్శించే దేశాల్లో ఫ్రాన్స్ ఒకటని, ప్రతి సంవత్సరం 10 కోట్లకు పైగా అంతర్జాతీయ పర్యాటకులు ఫ్రాన్స్‌ను సందర్శిస్తున్నారని తెలిపారు. పర్యాటకం, సంస్కృతి రంగాల అభివృద్ధి ద్వారా పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ప్రజల మధ్య సంబంధాలు మరింత బలోపేతమవుతాయని చెప్పారు. Sరత్‘ఫ్రాన్స్ మధ్య రక్షణ, ఔషధ తయారీ, సాంకేతిక రంగాల్లో బలమైన భాగస్వామ్యం కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో సుమారు 200 మంది ఫ్రెంచ్ పౌరులు నివసిస్తున్నారని తెలిపారు. తెలంగాణతో పర్యాటకం, సంస్కృతి, వారసత్వ పరిరక్షణ రంగాల్లో మరింత సహకారానికి ఫ్రాన్స్ సిద్ధంగా ఉందని చెప్పారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ పర్యాటక ప్రాంతాలను ఫ్రెంచ్ పర్యాటకులకు మరింత చేరువ చేసేందుకు సహకరిస్తామని హామి ఇచ్చారు.

# జీ రామ్ జీని ఉపసంహరించాలి

న్యూఢిల్లీ, జూన్ 29 : కేంద్ర ప్రభుత్వం గ్రావిణాభివృద్ధి పథకాలకు సంబంధించి తీసుకువస్తున్న సరికొత్త నిధుల విధానాలపై తెలం గాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. వీబీ జీ రామ్ జీ పథకంపై అభ్యంతరాలను కేంద్రా నికి మంత్రి సీతక్క తెలియజేశారు. సోమవారం ఢిల్లీలో జాతీయ గ్రావిణాభివృద్ధి సదస్సుకు సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రావిణా భివృద్ధి పథకాల అమలును జాతీయ సదస్సులో కేం ద్రానికి వివరించారు. జులై 2న వీబీ జీ రామ్ జీపై తెలంగాణ కేబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. వీబీ జీ రామ్ జీ పథకం కొనసాగించాలా లేక ఆ స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకం ప్రవేశపెట్టాలా అనే దానిపై ఆలోచన చేస్తామన్నారు. వీబీ జీ రామ్ జీ పథకం 60:40 నిధుల విధానంపై తెలంగాణకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకం పెడితే కేంద్రం నిధులు ఇవ్వదని..100శాతం ఆర్థిక భారం రాష్ట్రంపై పడుతోందని వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర గ్రావిణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు పలు కీలక సమస్యలు, నిధుల విడుదల అంశాలపై వినతిపత్రం సమర్పించారు. 'వికసిత్ గ్రామాలు‘2047' అనే గొప్ప ఆశయం నెరవేరాలన్నా, గ్రావిణ ప్రాంతాలు స్వయంసమృద్ధి సాధించాలన్నా రాష్ట్రాలపై కేంద్రం అదనపు ఆర్థిక భారం మోపకూడదని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన విబిజి రామ్ పథకంలో ప్రవేశపెడుతున్న కొత్త 60:40 నిధుల విధానంపై తెలంగాణ ప్రభుత్వం తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ నూతన ఆర్థిక సవికరణ వల్ల రాష్ట్రాలపై ఊహించని రీతిలో భారీ ఆర్థిక భారం పడుతుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ నిబంధనలపై జూలై 2న జరగబోయే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం ఒక తుది నిర్ణయం తీసుకోనుందని వెల్లడించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రావిణ ఉపాధి హామి పథకంలో గతంలో ఉన్నట్లుగానే 100 శాతం వేతనాల విధానాన్ని యథాతథంగా కొనసాగించాలని కేంద్రానికి డిమాండ్ చేశారు. అలాగే మెటీరియల్ కాంపోనెంట్‌కు సంబంధించి కూడా గతంలో ఉన్న 75 శాతం కేంద్ర వాటాను అలాగే ఉంచాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కేంద్ర నిధులు కోల్పోకుండానే, రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిస్థాయిలో కాపాడేలా తమ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన కింద రాష్ట్రంలో చేపట్టే గ్రావిణ రోడ్ల నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు ప్రధాన అడ్డంకిగా మారాయని మంత్రి సీతక్క కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఆదిలాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్లమల అటవీ ప్రాంతాల్లో అనేక రోడ్డు పనులు పూర్తిగా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రోడ్లే కాకుండా, అటవీ అనుమతులు సకాలంలో రాకపోవడం వల్ల ఏజెన్సీ ప్రాంతాల్లోని పేదలకు ఇళ్లు, బోర్‌వెల్లు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు కూడా అర్ధాంతరంగా ఆగిపోయాయని వివరించారు. ఈ క్లియరెన్స్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, రాష్ట్రానికి రావాల్సిన పీఎం ఆవాస్ యోజన గృహాల కేటాయింపులను కేంద్రం వెంటనే విడుదల చేయాలని కోరారు. కేంద్రం నుండి నిధుల విడుదలలో జరుగుతున్న జాప్యం వల్ల పనులు మందగిస్తున్నాయని, రాష్ట్రంలో అధికారుల తరచూ బదిలీల వల్ల కూడా కేంద్రానికి నివేదికలు సమర్పించడంలో కొంత ఆలస్యం జరిగిందని ఆమె అంగీకరించారు. ఇన్ని సవాళ్లు ఉన్నప్పటికీ గ్రావిణాభివృద్ధిలో తెలంగాణ అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తోందని మంత్రి సీతక్క గర్వంగా ప్రకటించారు. జల్ సంచార్ విభాగంలో తెలంగాణ రాష్ట్రానికి ఏకంగా 13 జాతీయ అవార్డులు రావడం తమ ప్రభుత్వ సమర్థవంతమైన పనితీరుకు నిదర్శనమన్నారు. అలాగే, దేశవ్యాప్తంగా 100 రోజుల ఉపాధి కల్పనను అమలు చేయడంలో తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో నిలిచిందని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్రాలపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తేనే గ్రామాల అభివృద్ధి మరింత వేగంగా సాధ్యమవుతుందని కేంద్రమంత్రికి వివరించారు. 100 రోజుల ఉపాధి కల్పనలో తెలంగాణ.. దేశంలో రెండో స్థానంలో ఉందని చెప్పారు. గత బీఆరఎస్ ప్రభుత్వం వద్దనడంతో పీఎం ఆవాస్ గృహాల కేటాయింపులు లేవని.. ఇప్పుడు వెంటనే ఇవ్వాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరుతోందన్నారు. తెలంగాణ నుంచి పన్నుల వాటా తీసుకుంటున్నప్పుడు కేంద్ర పథకాలు రాష్ట్రంలో అమలు చేయాలని తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు అటవీ క్లియరెన్స్‌పై వినతిపత్రం అందజే సినట్లు మంత్రి తెలిపారు. కేంద్రం నుంచి నిధుల విడుదలలో కూడా జాప్యం జరుగుతోందన్నారు. తరచూ అధికారుల బదిలీలతో నివేదికల సమర్పణలో ఆలస్యం జరిగిందని అన్నారు.

# హరీశ్‌కు పిచ్చెక్కింది..

(మొదటి పేజీ తరువాయి)

కోసం ఇప్పటివరకు 18 నియోజకవర్గాలలో 23 స్థలాలను గుర్తించడం జరిగిందన్నారు. కొత్త రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదు. భూముల ధరల సవరణలు ఎక్కడైనా పొరపాటుగా ఎక్కువ ధర నిర్ణయిస్తే సరిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. తాండూరులో ఇదే విధంగా జరిగితే సరిదిద్దడం జరిగింది. అని మంత్రి పొంగులేటి అన్నారు.

### మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ తెలంగాణ భవితకు పునాది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధికి, హైదరాబాద్ నగర రూపురేఖలను మార్చే చారిత్రాత్మక ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని మంత్రి పొంగులేటి రెడ్డి అన్నారు. మూసీ పునరుజ్జీవంతో నగరానికి కొత్త జీవం పోసేలా, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోందన్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ, పునరావాసం తదితర అంశాలపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంత్రి సోమవారం ఉన్నతాధికారులతో సమగ్ర సవిక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేశ్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, మసి రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఎండీ ఈ.వి. నర్సింహారెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మసి నదిని పునరుజ్జీవింప జేసి, దాన్ని పర్యాటకం, ఉపాధి, ఆర్థికాభివృద్ధికి కేంద్రంగా మార్చాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ కేవలం ఒక అభివృద్ధి కార్యక్రమం మాత్రమే కాదని, ఇది భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన, పర్యావరణహితమైన జీవన వాతావరణాన్ని అందించే సంకల్పమని వివరించారు. మసి నది కాలుష్యంతో ఎన్నో దశాబ్దాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వరదల సమయంలో పరివాహక ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుందని తెలిపారు. వరద నియంత్రణ, నీటి శుద్ధి, పచ్చదనం పెంపు, రోడ్లు, పార్కులు, వాక్‌వేలు, వినోద కేంద్రాలు ఏర్పాటు ద్వారా మసి పరివాహక ప్రాంతాలను సరికొత్త జీవన కేంద్రాలుగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్టుగా మసి ప్రాజెక్ట్ ఎవరికీ వ్యతిరేకం కాదని, ఎవరికీ అన్యాయం జరగకుండా ప్రభుత్వం ముందుకు సాగుతోందని గుర్తు చేశారు. అభివృద్ధి కార్యక్రమాల పేరుతో పేదల జీవితాలు దెబ్బతినకుండా ప్రతి నిర్ణయం మానవీయ కోణంలోనే తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతిష్ఠాత్మకమైన ఈ ప్రాజెక్టులో భూ సేకరణ ప్రక్రియలో ప్రజా కోణంలో ఆలోచించి మానవీయ కోణంలో నిర్ణయాలు ఉండాలని అధికారులకు సూచించారు. ఇళ్లు కోల్పోయే కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని ఇందుకు అవసరమైన క కార్యాచరణ రూపొందించి తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు. భూములు కోల్పోయే వారికి చట్టబద్ధమైన పరిహారం, అవసరమైన పునరావాసం కల్పించడంలో ప్రభుత్వం ఎటువంటి రాజీ పడబోదని మంత్రిగారు స్పష్టం చేశారు.

## సంక్షేమం మెచ్చి.. కరుణించిన వరుణుడు

(మొదటి పేజీ తరువాయి)

తలపెట్టిన రైతు ఆశీర్వాద సభ ప్రాంతాన్ని సోమవారం మధ్యాహ్నం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి పరిశీలన చేశారు. అనంతరం ఆయన విడియాతో మాట్లాడుతూ.. లక్షలాది మంది రైతుల సమక్షంలో ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులందరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించాలని భావించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల్లో ఇక్కడ సభ నిర్వహించడం అందరికీ ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు. తొలిరోజు ప్రారంభ సభగా అనుకున్న ఈ కార్యక్రమాన్ని, ఇప్పుడు రైతు భరోసా పంపిణీ పూర్తి అయిన తర్వాత మరింత ఉత్సాహంగా 'రైతు ఆశీర్వాద సభ' పేరుతో ముగింపు వేడుకగా నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వర్షాలు తగ్గిన తరువాత వాతావరణ శాఖ నివేదికలను అనుసరించి ముఖ్యమంత్రి, కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు. సభ నిర్వహణ తేదీలపై ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే వాతావరణ శాఖ నుంచి వారం రోజుల ముందస్తు అంచనాలను తీసుకుంటుందని ఆయన అన్నారు. జులై నెల 3, 4 తేదీల వరకు వర్షాలు ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసేందుకు మరో వారం రోజుల వాతావరణ సమాచారాన్ని సేకరించాలని ఆదేశించాం. వాతావరణ పరిస్థితిని బట్టి ఈ సభను వచ్చే 6, 7 లేదా 8వ తేదీల్లో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సత్తెపల్లి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయిలతో పాటు జిల్లాలోని శాసనసభ్యులంతా సమన్వయంతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న మిగతా ఎమ్మెల్యేలు, ప్రజలు, రైతాంగ సోదరులు ఈ సభకు తరలిరావడానికి భారీ ఉత్సాహాన్ని చూపిస్తున్నారని, ప్రజలు ఊహించని రీతిలో ఈ సభ అత్యంత విజయవంతం కాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## 2028లో డబుల్ ఇంజిన్ సర్కార్ ఖాయం

హైదరాబాద్/హన్మకొండ, (వార్త వేదిక సూర్య):

జీవితం వంద విటర్ల పరుగుపందెం కాదని.. మన ఓపికకు పరీక్ష అని భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ వీబీఐటీ క్యాంపస్‌లో వికసిత్ భారత్ స్టూడెంట్స్ కాంక్లేవ్‌లో ఆయన పాల్గొన్నారు. భాజపా యువ మోర్చా ఆధ్వర్యంలో దీనిని నిర్వహించారు. రాజకీయా ల్లో ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నారని ఓ విద్యార్థి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. చిన్న వయసులోనే అను కోకుండా రాజకీయాల్లోకి వచ్చాను. రాజకీయాల్లోకి వచ్చాక నా భవిష్యత్తుపై గందరగోళంలో పడ్డాను. ఏ పని చేసినా నాదైన ముద్ర ఉండాలని గట్టిగా అనుకున్నాను. అప్పగించిన పనిని నిబద్ధతతో పూర్తి చేయడమే నా బలం. వేగంగా లక్ష్యాలు చేరాలనే ఆరాటంలో నేటి యువత ఉంది. ఏ పనినైనా ఓపిక, నిలకడ, శక్తితో చేసినప్పుడే ఫలితాలు వస్తాయని అన్నారు. ఇదిలావుంటే రంగారెడ్డి జిల్లా రూరల్ భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని నితిన్ నబీన్ ఘనంగా ప్రారంభించా రు. ఇదే సందర్భంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు వర్చువల్ విధానం ద్వారా మరో 9 జిల్లాల పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నితిన్ నబీన్ మాట్లాడుతూ.. నాటి నిజాం నిరం కుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కల్పించిన ఉక్కుమ నిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్‌కు, అలాగే ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. పార్లమెంట్‌లో నాడే తెలంగాణ వాణి ని బలంగా వినిపించిన దివంగత నేత సుష్మా స్వరాజ్ సేవల ను కూడా ఆయన ఈ సందర్భంగా స్మరించుకున్నారు. గతం లో దేశవ్యాప్తంగా బీజేపీ కేవలం రెండు లోక్‌సభ స్థానాలు గెలిచినప్పుడు.. అందులో ఒకటి తెలంగాణ నుంచేనని నితిన్ నబీన్ గుర్తుచేశారు. ఈ స్థాయికి చేరడానికి ఎంతో మంది పార్టీ కార్యకర్తలు తమ ప్రాణాలను త్యాగం చేశారని కొనియాడారు. తెలంగాణకు లీడర్లు ఎంతో దూరం లేరని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ప్రతి మలలోనూ కమలం వికసించి, భగవా ధ్వజం ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నో ఆటంకాలు ఎదురైనా తీవ్రంగా సంఘర్షణ చేసి ఎలాగైతే విజయం సాధించామో, తెలంగాణలోనూ అదే పునరావృతం అవుతుందన్నారు. బెంగాల్‌లో పార్టీని గెలిపిం చిన సునీల్ బన్సల్ ఇక్కడే ఉన్నారని, తెలంగాణలో కూడా అం తకన్నా ఎక్కువ కష్టపడి పార్టీని గెలిపించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్షిస్తున్న 'వికసిత భారత' లక్ష్యం సంపూర్ణంగా నెరవేరాలి అంటే తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని నితిన్ నబీన్ స్పష్టం చేశారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే పార్టీ అధికారంలో ఉండే 'డబుల్ ఇంజన్ సర్కార' వస్తేనే తెలంగాణ అన్ని రంగాల్లో అద్భుతంగా అభివృ ద్ధి చెందుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల అసలైన కలలు సాకారం కావాలన్నా, ఒక వికసిత తెలంగాణ నిర్మా ణం జరగాలన్నా ప్రజలంతా బీజేపీతో కలిసి రావాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో జరగబోయే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించబోతోందని ఆయన జోస్యం చెప్పారు.

### వరంగల్ బిడ్డ పీవీకి కాంగ్రెస్ సముచిత గౌరవం ఇవ్వలేదు

ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ విశ్వగురుగా ఎదుగుతోందని భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. పన్నెండేళ్ల మోదీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి పొందారని చెప్పారు. హనుమకొండలో భాజపా బూత్ అధ్యక్షుల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సుష్మాస్వరాజ్ ఎంతో కృషి చేశారని చెప్పారు. వరంగల్ మున్సి పల్ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించాలి. వరంగల్ ఖిల్లాపై కాషాయజెండా ఎగరాలి. విభజన రాజకీయాలు చేస్తున్నవారికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. వరంగల్ బిడ్డ పీవీ నర్సింహారావుకు ఢిల్లీలో అవమానం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకు సరైన గౌరవం కూడా ఇవ్వలేదు. పీవీ స్మారక నిర్మాణానికి సోనియాగాంధీ అంగీకరించలేదు' అని నితిన్ నబీన్ విమర్శించారు.




# చౌటుప్పల్ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం





**తీగల మోహన్ రావు... నల్లగొండ జిల్లా మాజీ గవర్నర్**

**లయన్స్ క్లబ్బులో సభ్యులుగా ఉండడం నా అదృష్టం**

**మోగుదాల పావని రమేష్, చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్**

చౌటుప్పల్, జూన్ 29 వార్తా వేదిక సూర్య

సమాజ సేవలో ముందుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ, సేవ లు అభినందనీయమని లయన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా మాజీ గవర్నర్ తీగల మోహన్ రావు, సోమవారం రోజున వలిగొండ రోడ్డులో గల లయన్స్ భవన్ నందు నిర్వహించిన, లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ 11వ ప్రమాణ స్వీకార ఉత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ముఖ్యంగా విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, పేద విద్యార్థులకు సహాయం వంటి రంగాలలో లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలు సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని కొనియాడారు. లైన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా 210 దేశాల్లో విస్తరించి 15 లక్షల సభ్యులతోటి ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి చేసుకుని చౌటుప్పల్ లో ఉచిత కంటి ఆసుపత్రి నిర్మించి, పది సంవత్సరాలుగా వేల మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం, జిల్లాలోనే మంచి గుర్తింపు పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎండి ఆతార్ పాషా, కార్యదర్శి దాచేపల్లి రాజు, కోశాధికారి బత్తిని రఘు లను లైన్స్ క్లబ్ ఫస్ట్ వాయిస్ డిస్టిక్ గవర్నర్, కోడె సతీష్ గారు ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. నూతన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. లైన్స్ క్లబ్ చౌటుప్పల సేవ క్లబ్బులో సభ్యులుగా ఉండడం ఎంతో అదృష్టమని మోగుదాల పావని మాట్లాడుతూ అన్నారు. లైన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని, సేవా భావంతో పనిచేస్తున్న ప్రతి సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, పోలోజు శ్రీనివాస చారి, గోషిక కరుణాకర్, మొగుదాల రమేష్, బాచుపల్లి రవీందర్, తిరందాస్ జగన్నాథ్, సిలివేరా మంగయ్య, ఉప్పు ఆంజనేయులు, నాంపల్లి రమేష్, కొనసం రాంరెడ్డి, కాసుల వెంకటేశం, కటకం ప్రశాంత్, కామిశెట్టి చంద్రశేఖర్, తిరుమలరెడ్డి, గోపగోనీ లక్ష్మణ్, దాచేపల్లి శ్రీను, భాస్కర్ రెడ్డి, పనిందర్, పోలోజు రాజు, శ్రీనివాస చారి, వనం రాజు, వేముల నరసింహ, సత్యనారాయణ చారి, కాంశెట్టి భాస్కర్, అనిల్, ప్రతాపరెడ్డి, సంపూర్ణ చారి, పాల్గొనడం జరిగింది.



## ఇందిరమ్మ ఇళ్ల తో పేదలకు సొంత ఇంటి కల

**లబ్ధిదారుల ఇళ్ల వద్ద ముగ్గు పోసిన సర్పంచ్ ఎడ్ల శంకర్..**

నాగర్ కర్నూల్ జూన్ 29(వార్తా వేదిక సూర్య ):

మిడ్జిల్ మండల కేంద్రంలోని 1వ వార్డులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన గృహాల నిర్మాణాలకు గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్ మరియు వార్డు సభ్యులు కలిసి లబ్ధిదారుల ఇంటి స్థలాల వద్ద సంప్రదాయబద్ధంగా ముగ్గు వేసి గృహ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రతి అర్హత కుటుంబానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## జులై 4న మిడ్జిల్ మండల కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

**మిడ్జిల్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై స్థల పరిశీలన**

నాగర్ కర్నూల్ జూన్ 29 (వార్తా వేదిక సూర్య)



మిడ్జిల్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రాక సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభ, అలాగే గోపాల్ రెడ్డి విగ్రహం మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాల ఏర్పాట్లలో భాగంగా, సోమవారం జిల్లా అధికారులు సంబంధిత స్థలాలను పరిశీలించారు. బహిరంగ సభ వేదిక,మిడ్జిల్ బస్టాండ్ పరిసరాలు మరియు విగ్రహావిష్కరణకు సంబంధించిన ప్రాంతాలను జిల్లా అధికారులు,డీఎస్పీ ఆర్డీవో, ఎమ్మార్వో తదితర అధికారులు సందర్శించి పరిశీలించారు.స్థానిక గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు పార్టీ కార్యకర్తలు అధికారులతో కలిసి కార్యక్రమాల నిర్వహణకు అనువైన స్థలాలను చూపించి, అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

## జినుగురాల గ్రామంలో వైభవంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

నాగర్ కర్నూల్ జూన్ 29 (వార్తా వేదిక సూర్య) :




దేవరకద్ర మండల పరిధిలోని జినుగురాల గ్రామంలో ఏరువాక పౌర్ణమి పండుగ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి (జియంఅర్) పాల్గొన్నారు ఏరువాక తాడు తెంచు మరియు ట్రాక్టర్ రివర్స్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పొలాలు సస్యశ్యామలంగా మారాలని ఆకాంక్షిస్తూ రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ం

## మార్కండేయ నగర్‌లో ముమ్మరంగా డ్రైనేజీ పూడికతీత పనులు..

**స్వయంగా పరిశీలించిన కాంట్రాక్టర్ ప్రశాంత్**

రాజేంద్రనగర్, జూన్ 29 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి సెక్షన్ మార్కండేయ నగర్‌లో డ్రైనేజీ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పూడికతీత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వాటర్ వర్క్స్ మేనేజర్ ఖాదర్ బీజం పర్యవేక్షణలో ఈ పనులను శరవేగంగా నిర్వహిస్తున్నారు. ?మార్కండేయ నగర్ వీధుల్లో జెట్టింగ్ మిషన్ ద్వారా డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ నుండి సిల్ట్ (మట్టి, వ్యర్థాలు) బయటకు తీస్తున్నారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, తీసిన మట్టిని వెంటనే అక్కడికక్కడే సిల్ట్ వెహికల్ (వ్యర్థాల రవాణా వాహనం) సహాయంతో తరలిస్తున్నారు. కాంట్రాక్టర్ ఎర్రోళ్ల ప్రశాంత్ నేతృత్వంలో ఒక డ్రైవర్, ఇద్దరు లేబర్ కలిసి ఈ వ్యర్థాల తొలగింపు ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ పూడికతీత పనులను కాంట్రాక్టర్ ఎర్రోళ్ల ప్రశాంత్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు వాటర్ వర్క్స్ అధికారులు నిరంతరం శ్రమిస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## చౌటుప్పల్‌లో ఘనంగా 'ఇందిరమ్మ మహిళా శక్తి' చీరల పంపిణీ




**మహిళల అభ్యున్నతికి మహిళా చైర్ పర్సన్ గా ఎల్లవేళలా కృషి చేస్తా**

**మున్సిపాలిటీ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**

చౌటుప్పల్ జూన్ 29 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలో తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం "ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ" అత్యంత వైభవంగా సోమవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి రోడ్ లో ఉన్న కళాశ్రీ ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ముఖ్యఅతిథిగా మోగుదాల పావని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా మున్సిపల్ కమిషనర్ లిలిఎన్. వెంకటేశ్వర నాయక్ హాజరై,కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని 618 సంఘాలకు గాను 20 మహిళా సంఘాల సభ్యులకు సుమారు 192 మంది మహిళా సభ్యులకు మున్సిపాలిటీ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా వివిధ వార్డుల కౌన్సిలర్లు వారి వారి వార్డుల మహిళ సంఘ సభ్యులకు చీరలను అందజేశారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసమే ప్రభుత్వం ఈ ఇందిరమ్మ మహిళా శక్తి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని, మహిళా సంఘాల బలోపేతానికి, వారి అభ్యున్నతికి మున్సిపాలిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ విజయవంతమైన కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు,షాది ఖానా చైర్మన్ కరీం, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు రిసోర్స్ పర్సన్స్ (గ్రాం), మెప్మా సిబ్బంది మరియు మున్సిపాలిటీకి సంబంధించిన వివిధ మహిళా సంఘాల లీడర్లు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సేవే మా ధ్యేయం -- విద్యే మా లక్ష్యం

**ఎన్ ఎల్ ఎన్ ఫౌండేషన్ మరోసారి తన సామాజిక బాధ్యతను నెరవేర్చింది.**

ఉప్పల్ జూన్ 29 (వార్త వేదిక సూర్య )






హైదరాబాద్‌లోని ఉప్పల్‌కుచెందిన మల్లం శ్రీను అనారోగ్య కారణాల వల్ల పూర్తిగా కంటి చూపు కోల్పోయి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయన ఇద్దరు పిల్లల విద్యాభ్యాసం కొనసాగించేందుకు సహాయం అవసరమని జవాన్ ఫౌండేషన్‌కు చెందిన శివుడు గారి ద్వారా విషయం ఎన్ ఎల్ ఎన్ ఫౌండేషన్ దృష్టికి వచ్చింది. వారి పరిస్థితిని పరిశీలించిన ఎన్ ఎల్ ఎన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. నాతి శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఫౌండేషన్ వెంటనే స్పందించింది.

పిల్లలకు అవసరమైన స్కూల్ పుస్తకాలు, యూనిఫామ్‌లు, షూస్ మరియు స్టేషనరీ సామగ్రిని అందజేసి వారి విద్యకు చేయూతనిచ్చింది.

ఈ విద్యా సామగ్రిని ఎన్ ఎల్ ఎన్ ఫౌండేషన్ సభ్యులు రామకృష్ణనాతి ,గణేష్ నాతి స్వయంగా మల్లం శ్రీను కుటుంబానికి అందజేశారు. ఈ సహాయం ద్వారా ఆ చిన్నారులు ఎలాంటి ఆటంకం లేకుండా తమ విద్యను కొనసాగించాలని ఎన్ ఎల్ ఎన్ సభ్యులు ఆకాంక్షించారు. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న జవాన్ ఫౌండేషన్ శివుడు , ఎన్ ఎల్ ఎన్ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. అలాగే మల్లం శ్రీను కుటుంబ సభ్యులు ఎన్ ఎల్ ఎన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. నాతి శ్రీనివాస్ కు అలాగే సహాయ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రామకృష్ణ నాతి , గణేష్ నాతి ఫౌండేషన్ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పేద విద్యార్థి ఉన్నత విద్యకు చేయూత

**నాతి లక్ష్మి నర్సింహా ఎన్ ఎల్ ఎన్ ఫౌండేషన్' బెస్ట్ రన్నర్స్ ఫౌండేషన్ ఉదార సహాయం**

ఘట్కేసర్ జూన్ 29( వార్త వేదిక సూర్య )




మహారాష్ట్ర రాష్ట్రంలోని ముంబై, ధారావికి చెందిన ప్రేరణ కాశీనాథ్ వర్పే అనే నిరుపేద విద్యార్థిని ప్రస్తుతం సతారాలోని ఫార్మసీ కళాశాలలో ఇంటిగ్రేటెడ్ డాక్టరల్ డిగ్రీ (ఫార్మా డి ) రెండవ సంవత్సరం చదువుతోంది. ఆర్థిక పరిస్థితులు అత్యంత క్లిష్టంగా ఉండటంతో ఆమె ఉన్నత విద్యను కొనసాగించడం కష్టసాధ్యంగా మారింది. ఈ విషయాన్ని గోలి మల్లేష్(విలేజ్ సెక్రటరీ) ద్వారా తెలుసుకున్న నాతి లక్ష్మి నర్సింహా( ఎన్ ఎల్ ఎన్ ) ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. నాతి శ్రీనివాస్ గారు వెంటనే స్పందించారు. విద్యార్థిని చదువు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగాలనే లక్ష్యంతో ఆమె విద్యకు అవసరమైన ?70,000 ఆర్థిక సహాయాన్ని స్థానిక ఎన్ ఎల్ ఎన్ సభ్యులు నాతి గణేష్, గోలి మల్లేష్ ద్వారా అందించి, ఉన్నత విద్యాభ్యాసానికి అండగా నిలిచారు.

కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, విద్యార్థినితో మాట్లాడి ఆమెకు భవిష్యత్తు లక్ష్యాలపై మార్గదర్శకత్వం అందిస్తూ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ప్రోత్సహించారు.

"పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి లేదా విద్యార్థిని ఉన్నత విద్యకు దూరం కాకూడదుఅనే మహోన్నత సంకల్పంతో ఎన్ ఎల్ ఎన్ ఫౌండేషన్ మరియు బెస్ట్ రన్నర్స్ ఫౌండేషన్ విద్యార్థులకు నిరంతరం అండగా నిలుస్తూ, వారి విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నాయి అని అన్నారు. విద్యే సమాజ అభివృద్ధికి పునాది... ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థికి అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత. సదా విద్యార్థుల సేవలో.. నాతి లక్ష్మి నర్సింహ ఫౌండేషన్ గణేష్ నాతి 9988801363



## బౌద్ధనగర్ డివిజన్లో చురుకుగా ఎస్ఐఆర్ కార్యక్రమం

సికింద్రాబాద్, జూన్ 29(వార్త వేదిక సూర్య)

మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు సోమవారం బౌద్ధనగర్ డివిజన్ పలు చోట్ల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేష్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ ప్రజలకు పాత్రలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బకిర్, ఇమ్రాన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకే "ఎస్ఐఆర్" సేవలు

సికింద్రాబాద్, జూన్ 29(వార్త వేదిక సూర్య)



ప్రజల చెంతకే "ఎస్ఐఆర్" సేవలు నిర్వహిస్తున్నామని బౌద్ధనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, అన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు సోమవారం డివిజన్ పరిధిలోని కౌసర్ మాజిద్ పలు ప్రాంతాల్లో బిఎల్ఓ వసీం తో కలిసి పర్యటించి ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ ఫారం పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయుకులు బాబా తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు భరోసా 'కళ్యాణ లక్ష్మి', 'షాదీ ముబారక్'

**-లబ్ధిదారులకు రూ. 29.03 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్, జూన్ 29 ( వార్త వేదిక సూర్య ) :



పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గండిపేట్ మండలానికి చెందిన లబ్ధిదారులకు ఆయన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 29 మంది లబ్ధిదారులకు రూ. 29,03,364 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వం పేద కుటుంబాలకు అండగా నిలుస్తుందని, ఆడబిడ్డల పెళ్లిళ్లు ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఘనంగా జరగాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

?ఈ కార్యక్రమంలో గండిపేట్ మండల తహసిల్దార్, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
మంగళవారం
జూన్ 30, జూన్ 2026
సంపుటి : 2 సంచిక : 41
Follow:

# సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**బీజేపీ రాష్ట్ర నాయకుడు సోల్కర్ రెడ్డి డిమాండ్**

**-2002 ఓటరు రికార్డులను తెలుసుకునేందుకు ప్రత్యేక డిజిటల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి**

**-సాంకేతిక కారణాలతో ఏ ఒక్క అర్హుడి ఓటు హక్కు తొలగించినా సహించేది లేదు**

**-క్షేత్రస్థాయిలో అదనపు సహాయ కేంద్రాలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి**

రాజేంద్రనగర్, జూన్ 29 ( వార్త వేదిక సూర్య ) :

ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే కీలక కార్యక్రమమే అయినప్పటికీ, దీని అమలు తీరులో క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు సోల్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ?ఓటరు జాబితాలను పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమైనప్పటికీ, సరైన అవగాహన లేకపోవడం, సమాచార లోపం కారణంగా సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత సవరణ ప్రక్రియలో 2002 ఓటరు జాబితాను ప్రామాణికంగా పరిగణిస్తుండటంతో ప్రజల్లో తీవ్ర గందరగోళం నెలకొందని సోల్కర్ రెడ్డి పేర్కొన్నారు. రెండు దశాబ్దాల క్రితం నాటి రికార్డులు చాలా కుటుంబాల వద్ద భద్రంగా లేవని, అప్పట్లో కుటుంబంలో ఎవరి పేరు



నమోదై ఉందో తెలుసుకునే వీలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఎన్నికల సంఘం దీనిపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటు, 2002 ఓటరు వివరాలను ప్రజలు సులభంగా తెలుసుకునే విధంగా ప్రత్యేక డిజిటల్ వ్యవస్థను లేదా హెల్ప్ డెస్క్‌లను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అవసరమైన ధ్రువీకరణ పత్రాల విషయంలో స్పష్టత లేకపోవడం వల్ల వృద్ధులు, దివ్యాంగులు, రోజువారీ కూలీలు కేంద్రాల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆయన ఎత్తిచూపారు. కొన్ని ప్రాంతాల్లో బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటికి చేరుకునేందుకు తగిన సమయం లేకపోవడం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని, ఈ ప్రక్రియ నత్తనడకన సాగుతోందని విమర్శించారు. చిన్న చిన్న సాంకేతిక లేదా పరిపాలనా కారణాలను చూపి అర్హులైన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ తలెత్తకూడదు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన అత్యంత విలువైన ఓటు హక్కు ఏ ఒక్కరికీ దూరం కాకూడదు" అని సోల్కర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి అర్హుడైన ఓటరు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేసుకునేలా ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సంఘానికి ముఖ్య సూచనలు:

?ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ?ప్రతి మండలం/డివిజన్ పరిధిలో అదనపు సహాయ కేంద్రాలను (హెల్ప్ డెస్క్ ) ఏర్పాటు చేయాలి. ?2002 ఓటరు జాబితాకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేక వ్యవస్థను ఉంచాలి.?బూత్ లెవల్ అధికారులకు తగిన సిబ్బందిని, వసతులను కల్పించి ప్రక్రియను వేగవంతం చేయాలి.?ప్రతి అర్హుడైన ఓటరు తన హక్కును సులభంగా వినియోగించుకునేలా ఎన్నికల సంఘం తక్షణమే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని సోల్కర్ రెడ్డి డిమాండ్ చేశారు.






## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ఎల్పీ విప్ కే.పీ. వివేకానంద మీడియా సమావేశం

కుత్బుల్లాపూర్ జూన్ 29 (వార్త వేదిక సూర్య)

మేడ్చల్ మెట్రో రైలు సాధన సమితి ప్రతినిధులతో కలిసి కొంపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ఎల్పీ విప్ శ్రీ కే.పీ. వివేకానంద మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా ప్రజలకు హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ముఖ్యంగా మేడ్చల్ మెట్రో రైలు ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు.

ప్రజల దృష్టి మళ్లించేందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు చిత్రీకరించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని ఆరోపించారు. ఢిల్లీలో కేంద్ర నాయకులతో సఖ్యతగా వ్యవహరిస్తూనే, రాష్ట్రానికి వచ్చాక భిన్నంగా మాట్లాడటం ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయమని అన్నారు.

ఎల్ అండ్ టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మెట్రో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తర్వాత దాని పురోగతి పూర్తిగా నిలిచిపోయిందని, అభివృద్ధి పనులు ముందుకు సాగకుండా కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టినట్లుగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి ఎంపీగా ఎన్నికైన రేవంత్ రెడ్డి, ఆ ప్రాంత ప్రజలకు ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు చేయకుండా కేవలం రాజకీయ ప్రచారానికే పరిమితమయ్యారని పేర్కొన్నారు.

మేడ్చల్ మెట్రో రైలు సాధన సమితి చేపట్టే ఉద్యమానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మెట్రో ప్రాజెక్టు అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధంగా ఒత్తిడి తీసుకొచ్చేలా కార్యాచరణ రూపొందిస్తామని ఎమ్మెల్యే శ్రీ కే.పీ. వివేకానంద తెలిపారు.

## అలకాపూర్‌లో ఘనంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం

రాజేంద్రనగర్, జూన్ 29 ( వార్త వేదిక సూర్య ) :



వి ఆర్ 4 సహయోగ్ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అలకాపూర్‌లోని తుల్జారామ్ భాగ్ ఆలయంలో పౌర్ణిమ సోమవారం సందర్భంగా సామూహిక శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఉచితంగా పూజా సామగ్రిని సమకూర్చగా, పూజారి మండువ మధుసూదన్ శర్మ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో గణపతి పూజ, అమ్మవారి కుంకుమార్చన, ధాన్యాలతో నవగ్రహ, అష్టదిక్పాలకుల పూజలు, అనంతరం శ్రీ సత్యనారా యణ స్వామి వ్రతం నిర్వహించారు. పూజ అనంతరం వ్రతంలో పాల్గొన్న భక్తులతో పాటు ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ విఘ్నేశ్ మహారాజ్ మార్గదర్శకత్వంలో అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ విషయాన్ని ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ అందే లక్ష్మణ్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుమనలిని, హరి హారనాథ్ రెడ్డి, నూకల మంజూ, బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పెట్ శ్రీ కట్ట మైసమ్మ ఆలయాన్ని దర్శించుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, జూన్ 29(వార్త వేదిక సూర్య)



ఈ రోజు శామీర్ పెట్ శ్రీ కట్ట మైసమ్మ ఆలయాన్ని బౌద్ధనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, మాజీ వార్డు మెంబర్ మంద జగన్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ఆ యొక్క అమ్మవారి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరి కుటుంబంలో మంచి జరగాలని పేర్కొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**: యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**

రాజేంద్రనగర్, జూన్ 29 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి. వెంకటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు కమతం యాదగిరి, ఎం. మద్దిలేటి, రాష్ట్ర కార్యదర్శులు బొడ్డుపల్లి కిషన్, కే. నర్సయ్య తదితరులు కలిసి జాయింట్ డైరెక్టర్ టి.ఎస్.వి.ఎన్. త్రిలేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న స్టాఫ్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, వారి ఉద్యోగ భద్రత, వేతనాలు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని యూనియన్ నాయకులు కోరారు. కార్మికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

## జడ్చర్ల బస్టాండ్‌లో పల్స్ పోలియో కార్యక్రమం

నాగర్ కర్నూల్ జూన్ 29 (వార్తా వేదిక సూర్య ):



జడ్చర్ల పట్టణంలో పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో పోలియో చుక్కలు బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలియో కేంద్రంలో కొంగలి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రయాణాల్లో ఉన్నవారు, సంచార జాతుల వారు మరియు స్థానిక ప్రజలకు సైతం ఈ సౌకర్యం అందుబాటులో ఉండేలా రద్దీగా ఉండే జడ్చర్ల బస్టాండ్‌లో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కొంగలి శ్రీకాంత్ స్వయంగా ఒక చిన్నారికి పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కొంగలి శ్రీకాంత్ మాట్లాడుతూ

ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత. గతంలో వేయించినప్పటికీ, ప్రతి విడతలోనూ తప్పనిసరిగా మన పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం, పక్షవాతం లాంటి మహమ్మారి బారిన పడకుండా కాపాడుకోవడానికి ఈ రెండు చుక్కల మందు ఎంతో కీలకం అని పేర్కొన్నారు. బస్టాండ్ పరిసరాల్లోని ప్రయాణికులందరూ తమ పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు ప్రయాణికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించిన మేడ్చల్ డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్

కుత్బుల్లాపూర్ జూన్ 29 (వార్త వేదిక సూర్య)

గాజులరామవరం డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో జరుగుతున్న సర్ ఓటు మ్యాపింగ్ కార్యక్రమాన్ని మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ గారు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఓట్ మ్యాపింగ్ ను పర్యవేక్షించారు...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ా×= కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలని కోరారు. బిఎల్‌ఓలు అందజేసే ఎమ్యూనరేషన్ ఫారంలో తమ పూర్తి వివరాలను సక్రమంగా నమోదు చేసి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు, బూతు లెవెల్ అధికారులు సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు...

అదేవిధంగా, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను గుర్తించి తొలగించేందుకు బిఎల్‌ఓలు కృషి చేయాలని, నకిలీ ఓట్లను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు జూలై 24వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు....

ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావడం



అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు...

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, సంతోష్ గుప్తా, యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్, సతీష్, మధుకర్, నరేష్, మారుతి, అశోక్, రవి గుప్త, రామిరెడ్డి, దేవదాస్, ఉప్పల సంతోష్,రాజు, ఆనంద్, ఉప్పల రాములు, లక్ష్మి, రజిత, రాధిక, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బూత్ లెవెల్ ఆఫీసర్లు పాల్గొన్నారు...

## క్రీడాకారులే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ఎదగాలి



**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

నాగర్ కర్నూల్ జూన్ 29 ( వార్తా వేదిక సూర్య ) :

మహబూబ్ నగర్ జిల్లాలో క్రీడా మైదానంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ కోచెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడా మైదానం క్రీడాకారులు ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ఎదగాలని పేర్కొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఔట్‌సోర్సింగ్ (కోచ్‌లకు) ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీన జీతాలు అందేలా జీఓ జారీ చేయడంతో పాటు కోటి రూపాయల వరకు బీమా సదుపాయం కల్పించినందుకు గాను కృతజ్ఞతగా జిల్లా క్రీడా మైదానంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు కేవలం ఆటలు మాత్రమే కాకుండా సమాజాన్ని ఏకం చేసే శక్తివంతమైన వేదిక అని అన్నారు. క్రీడల్లో ఎంపికలు ఎల్లప్పుడూ ప్రతిభ ఆధారంగానే ఉండాలని, మతం, కులం, వర్గం వంటి భేదాలకు స్థానం ఉండకూడదని స్పష్టం చేశారు. మంచి జట్టు నిర్మాణానికి సమర్థవంతమైన కెప్టెన్‌తో పాటు సరైన టీమ్ సెలెక్షన్ అవసరమని, ఆటగాళ్ల ప్రతిభను ఆధారంగా తీసుకుని ఎంపికలు జరగాలని పేర్కొన్నారు. యువత దేశం తరుపున అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే స్పోర్ట్స్ యూనివర్సిటీలు కీలకమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాకారుడిగా ఉండటంతో క్రీడల అభివృద్ధిపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారని, దక్షిణ కొరియా వంటి దేశాల్లో పర్యటించి అక్కడ ఉన్న క్రీడా సదుపాయాలను పరిశీలించి, తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు



తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల క్రీడాకారులకు తగిన అవకాశాలు లేకపోవడం, కోచ్‌ల నియామకం జరగకపోవడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో క్రీడలకు ప్రాధాన్యం పెరిగిందని, స్టేడియంల ఆధునికీకరణ, అంతర్జాతీయ స్థాయి సదుపాయాల కల్పన జరుగుతోందన్నారు. ప్రతి జిల్లా, ప్రతి మండలంలో క్రీడా సదుపాయాలు పెంచుతూ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌లో కూడా క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలలో కోచ్‌లను నియమించి విద్యార్థుల ప్రతిభను వెలికితీసే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. యువత క్రీడల వైపు మళ్లాలని, క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే వారిని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ కోచెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్.పి. వెంకటేష్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బెక్కెరి మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్ తాహెర్, నాయకులు జాజిమొగ్గ నర్సింహులు, అబ్దుల్ హక్, డివైఎస్ఓ రాజశేఖర్ రెడ్డి, కోచ్‌లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.






## గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కుత్బుల్లాపూర్ జూన్ 29 (వార్త వేదిక సూర్య)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ (కుత్బుల్లాపూర్ డివిజన్) పరిధిలోని మహానగర్ కమిటీ హాల్ ప్రాంగణంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిర కార్యక్రమం లో పాల్గొని, ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరి,అనంతరం క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ఉపయోగపడే మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనాన్ని పరిశీలించి, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.

## అంకం శ్రీనివాస్ నేత ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ కార్యక్రమం

రాజేంద్రనగర్, జూన్ 29 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బండ్లగూడ జాగీర్ హిమగిరి నగర్, రోడ్ నెం. 3లో ఉన్న అమర్ కిరానా జనరల్ స్టోర్ వద్ద ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని అంకం శ్రీనివాస్ నేత ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై స్థానికులకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఎన్యూమరేషన్ ఫారాలు నింపి సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో బీఎల్ఓలు, బీఎల్ఏలు, స్థానిక ప్రజలు పాల్గొని ఓటరు నమోదు, సవరణ ప్రక్రియలో చురుకుగా భాగస్వామ్యమయ్యారు.

## నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

### మల్లం మహేష్, డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు

నల్లగొండ బ్యూరో, జూన్ 29 (వార్తా వేదిక సూర్య )



నీట్ పేపర్ లీకేజీ ఘటన పై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన చేపట్టిన ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ అన్నారు. నీట్ పేపర్ లీకేజీకి రాజకీయ, పరిపాలనా బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు.విద్యార్థులు, యువజన సంఘాలు తమ సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. అలాంటి ఉద్యమాలను అణచివేయడానికి అక్రమ అరెస్టులకు పాల్పడటం తగదని, ప్రభుత్వం వెంటనే ఎస్ఎఫ్ఐ నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే చర్యలను అరికట్టాలని, ప్రజాస్వామ్య ఉద్యమాలపై నిర్బంధ వైఖరిని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని మల్లం మహేష్ కోరారు.

# గణేష్ నగర్‌లో ఓటరు సవరణ ప్రక్రియ పరిశీలన:ఎమ్మార్వో బొమ్మ రాములు




రాజేంద్రనగర్, జూన్ 29 ( వార్త వేదిక సూర్య ) :

మైలార్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని గణేష్ నగర్‌లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ఓటరు సవరణ ప్రక్రియను రాజేంద్రనగర్ ఎమ్మార్వో బొమ్మ రాములు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), బీఎల్ఏలతో మాట్లాడి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, నమోదు ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి అర్హుడైన ఓటరికి ఎన్యూమ రేషన్ ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని బీఎల్ఓలకు సూచించారు. అర్హులైన

ఈ సందర్భంగా ఎమ్మార్వో బొమ్మ రాములు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఓటరు సవరణ ప్రక్రియ గతంలో 2002లో జరిగిన తర్వాత ఇప్పుడు మళ్లీ చేపడుతున్నట్లు తెలిపారు. అప్పట్లో అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా మిస్ కాకూడదన్న లక్ష్యంతో పనిచేసినట్లే, ఇప్పుడు అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. 2002, 2025 ఓటరు జాబితాలను పరిశీలిస్తూ సవరణ ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. జాబితాలో లేని ఓట్లను తాత్కాలికంగా తటస్థ జాబితాలో ఉంచుతారని, అంత మాత్రాన వాటిని తొలగించినట్లు కాదని స్పష్టం చేశారు. సంబంధిత వ్యక్తులు సరైన ధ్రువపత్రాలు సమర్పిస్తే వారి ఓటు హక్కు కొనసాగుతుందని తెలిపారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ?ప్రజలు తమ ఓటరు వివరాలను సరిచూసుకుని అవసరమైన పత్రాలతో పాటు కలర్ పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను జతచేసి ఫారాలను సకాలంలో సంబంధిత అధికారులకు సమర్పించాలి. ?ప్రతి ఇంటికి బీఎల్ఓలు వెళ్లి కుటుంబ సభ్యులందరికీ విడివిడిగా ఎన్యూమరేషన్ ఫారాలు అందజేస్తారు. ప్రజలు ముందుగానే రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ధనంజయ్, బాస శ్రీనివాస్, పులిజాల వివేకానంద, కళ్లెం లక్ష్మారెడ్డి, నోముల శేఖర్, అనంతయ్య, సంజీవ్, శ్యాంసుందర్, అనిల్, బీఎల్ఓలు వరలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 19 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేయాలి






### జులై 2 న నిరుద్యోగుల సచివాలయం ముట్టడికి మద్దతూ - కల్వకుంట్ల కవిత

దిల్‌సుఖ్‌నగర్, జూన్ 29 ( వార్త వేదిక సూర్య ):

సోమవారం కవిత దిల్‌సుఖ్‌నగర్ లో నిరుద్యోగ యువత చేపట్టిన నిరసనలో పాల్గొని, వారికి మద్దతుగా ప్రసంగించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిన 19,000 పోలీస్ ఉద్యోగాలను 5,000కు తగ్గించడంపై కవిత గారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది నిరుద్యోగులను మోసం చేయడమేనని ఆమె పేర్కొన్నారు. అలాగే కానిస్టేబుల్ వయోపరిమితిని 36 ఏళ్లకు, ఎస్ఐ వయోపరిమితిని 38 ఏళ్లకు పెంచాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా, మూసీ ప్రాజెక్టు వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించడం సరికాదని ఆమె విమర్శించారు.

అంతేకాకుండా జూలై 2న నిరుద్యోగులు తలపెట్టిన సచివాలయ ముట్టడికి తన పూర్తి మద్దతు ఉంటుందని, ఈ పోరాటంలో నిరుద్యోగులకు అండగా ఉంటానని ఆమె భరోసా ఇచ్చారు. నిరుద్యోగులు ఒంటరి వారు కాదని, తెలంగాణ ఉద్యమకారులు అందరూ వారి పక్షాన నిలబడి ఉంటామని, అవసరమైతే ఉద్యమకారులందరూ మీతో కలిసి నడుస్తామని హామీ ఇచ్చారు. తనతో పాటు కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను మరియు పక్షాలను నిరుద్యోగుల వద్దకు వచ్చేలా చేస్తామని, ప్రభుత్వంపై రాజకీయ పరంగా ఒత్తిడి తీసుకువస్తామని పేర్కొన్నారు. తాము అనుకున్న 20,000 ఉద్యోగాలను సాధించే వరకు నిరుద్యోగులతో పాటు కలిసి నడుస్తానని ఆమె ఈ సందర్భంగా మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నాయకులు ఆకాష్, ఇంద్ర, రవి రాథోడ్, కుమార్, శింబు, నవీన్ పట్నాయక్, వంశీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్‌ను రద్దు చేయాలి



### కల్తీ ఎరువులు, విత్తనాలు, మందులను అరికట్టాలి..

### AIKMS జిల్లా కమిటీ డిమాండ్

### జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేత

నల్గొండ టౌన్ జూన్ 29 వార్త వేదిక సూర్య

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలని, రైతులను ఇబ్బందులకు గురిచేసే యూరియా యాప్ ను వెంటనే వెత్తి వేయాలని, కల్తీ ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులను అరికట్టాలనీ సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని గ్రీటింగ్స్ డే సందర్భంగా లిఅఖిల భారత రైతు –కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్ )నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశార

సందర్భంగా ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జ్వాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి లు మాట్లాడుతూ... ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు యూరియా ఇస్తామనడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పర్టీలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా యాప్ ను అప్డేట్ చేసుకోవాలనడంతో స్మార్ట్ ఫోన్ లేని రైతులు, పట్టాబుక్ నెంబర్ కి ఫోన్ నెంబర్ లింక్, సాగు విస్తరణ ధ్రువీకరణ అడగడం, యూరియా ను ఒకేసారి ఇవ్వకుండా దశల వారిగా ఇస్తామనడం అవగాహనా లేని, ఫోడ్లు లేని రైతులను తిప్పలు పెట్టడమేనని అన్నారు. మరోవైపు రైతులు అప్పులు చేసి వ్యవసాయం చేస్తే దళారీ కంపెనీలు కల్తీ ఎరువులు, విత్తనాలు, మందులు అంటగడుతున్నారని అన్నారు. బ్లాక్ మార్కెట్ లో ఎరువుల కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మే పెర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. సకాలంలో రైతులకు రైతు బంద్ ఇవాలని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల వరి పంటలకు ఐదు వందలు బోనస్ చెల్లించాలని, సబ్సిడీ ద్వారా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గజ్జి రవి, వేముల శంకర్, నాయకులు సుంచు బిక్షం, బి.వి చారి తదితరులు పాల్గొన్నారు





## ఓటర్లు తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్

సికింద్రాబాద్ , జూన్ 29 (వార్త వేదిక సూర్య)

ఓటర్లు తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ పిలుపునిచ్చారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు సోమవారం తార్నాక డివిజన్ పరిధిలోని ఆండాళ్ మిక్సర్ లేన్, వైశాలి గార్డెన్స్, సాయి సదన్, సాయి సంతోషి పలు ప్రాంతాల్లో బిఎల్ఓ అఖిల తో కలిసి పర్యటించి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ ఎన్యూమరేషన్ పాత్రలను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాటు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## రోస్టర్ అమలు చేయకుండా మాదిగల ఉద్యోగాలు పక్కదారి పట్టించారు

### ఎంజీయూ ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు మాచర్ల సుధీర్ మాదిగ

నల్లగొండ బ్యూరో, జూన్ 29 (వార్తా వేదిక సూర్య )



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఇటీవల చేపట్టిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ నిబంధనలు, ఎస్సీ వర్గీకరణ అమలు కాలేదని ఆరోపిస్తూ ఎంజీయూ ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు మాచర్ల సుధీర్ (మాదిగ) విశ్వవిద్యాలయం ఎస్సీ--ఎస్టీ సెల్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రేమ్ సాగర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ, ఎస్సీ మాదిగ (గ్రూప్--2) వర్గానికి రోస్టర్ ప్రకారం కేటాయించాల్సిన ఉద్యోగాలను అదే వర్గానికి ఇవ్వకుండా ఇతర వర్గాలకు కేటాయించడం వల్ల మాదిగలకు రావాల్సిన ఉపాధి అవకాశాలు కోల్పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇటీవల జరిగిన నియామకాలు రోస్టర్ విధానం, ఎస్సీ వర్గీకరణ స్ఫూర్తికి విరుద్ధంగా జరిగాయని పేర్కొంటూ, నియామకాలపై సమగ్ర విచారణ జరిపి ఎస్సీ మాదిగలకు కేటాయించిన ఉద్యోగాలను వారికే కేటాయించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్సీ--ఎస్టీ సెల్‌ను కోరారు. సామాజిక న్యాయం, రాజ్యాంగబద్ధ రిజర్వేషన్ హక్కులను పరిరక్షించేలా విశ్వవిద్యాలయం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీరి వెంట యూనివర్సిటీ ఎంఎస్ఎఫ్ నాయకులు సిద్ధు మాదిగ ఉన్నారు.

## సర్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, జూన్ 29 (వార్తా వేదిక సూర్య )



సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు (ఈఆర్వోలు), సహాయ రిటర్నింగ్ అధికారులు (ఏఈ ఆర్వోలు) తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 1,812 మంది బీఎల్ఓలను నియమించి వారికి కిట్లు, టీ–షర్టులు, క్యాపులు, ఐడీ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ప్రతి బీఎల్ఓకు అవసరమైన రెండు రకాల ఎన్యుమరేషన్ ఫారాలను అందిం చామని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 94 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని, బీఎల్ఓలు, సూపర్వైజర్లు ఇంటింటికీ వెళ్లి ఫారాలు అందజేస్తున్నారని తెలిపారు. సాంకేతిక సమస్యలు ఏవీ లేవని, మిగిలిన ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని వెల్లడిం చారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. సర్ ప్రక్రియలో ఫారాల పంపిణీ, సేకరణను వేగవంతం చేయాలని ఆదేశించారు. బీఎల్ఓలు, సూపర్వైజర్లు తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లి ఫారాలు అందజేసి తిరిగి స్వీకరించాలని సూచించారు. విధుల నిర్వహణ సమయంలో బీఎల్ఓలు ఐడీ కార్డు, టీ–షర్టు, క్యాప్ ధరించాలని చెప్పారు. ఏఆర్వోలు ఎప్పటికప్పుడు ప్రక్రియను పర్యవేక్షించాలని, ప్రతి ఫారంలో ఓటరు ఫోటో, సంతకం తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. సర్ ప్రక్రియపై సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు.నిర్ణయిత గడువులోగా ఫారాలను పంపిణీ చేయాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,జిల్లా రెవెన్యూ అధికారి దశరథ, అసిస్టెంట్ కలెక్టర్( ట్రైనీ) శ్రీకాంత్ రెడ్డి ,ఎన్నికల అధికారులు హాజరయ్యారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
మంగళవారం
జూన్ 30, జూన్ 2026
సంపుటి : 2 సంచిక : 41
Follow:

# భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి



### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, జూన్ 29 (వార్తా వేదిక సూర్య )

సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. డిండి,దున్నపోతుల గండి తదితర ప్రాజెక్టుల భూసేకరణ మొదలుకొని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ కార్యక్రమాన్ని వేగవంతం చేసి పూర్తిచేసేలా ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి ఫిర్యాదులపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని , సాధారణ ప్రజావాణి తో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని,పెద్ద శాఖలలో 5 కు మించి ఎక్కువ ఫిర్యాదులు పెండింగ్ లో లేకుండా చూడాలని, చిన్న శాఖలలో అసలు ఫిర్యాదులే పెండింగ్ లేకుండా పరిష్కరించాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఎప్పటిలాగే వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలు , హాస్టళ్లలో ప్రవేశాల కోసం వచ్చిన దరఖాస్తులను ఆయా సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు పరిశీలించి వాటికి ప్రాధాన్యత ఇచ్చి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేయాలని చెప్పారు. వనమహోత్సవం కింద ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని పాఠశాలలు, హాస్టల్లలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, ప్రతి విద్యార్థితో ఒక మొక్క నాటించి సంరక్షించే బాధ్యత అప్పగించాలన్నారు. జిల్లాలో యూరియా కొరత లేకుండా చూడాలని, ఎక్కడ ఇబ్బంది రాకూడదని , ఇదే సమయంలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటలు సాగు చేసి నష్టపోకుండా అవగాహన కల్పించాలని, వర్షాలు వచ్చినప్పుడు పంటలు సాగు చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు అన్ని సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని, వచ్చేనెల మొదటి వారంలో ఫుడ్ సేఫ్టీ సమావేశాలు నిర్వహించాలని, జిల్లా అధికారులందరూ మంగళవారం లోగా టూర్ డైరీలు సమర్పించాలని ఆదేశించారు.శాఖలకు సంబంధించి నివేదికలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. మిర్యాలగూడలో పైలెట్ పద్ధతిన చేపట్టిన నక్ష సర్వే పనులు వేగవంతం చేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు ,తదితర అంశాలపై సమీక్షించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ,డిఆర్ఓ దశరథ్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జెడ్పి సి ఈ ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనింగ్) శ్రీకాంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 65,ఇతర శాఖలకు 41,మొత్తం 106 ఫిర్యాదులు వచ్చాయి.






## విద్యుత్ పనుల పురోగతిపై ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమీక్ష సమావేశం

నల్గొండ టౌన్ జూన్ 29 వార్త వేదిక సూర్య

విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో గ్రామాలు, పట్టణాల్లో విద్యుత్ సరఫరా పరిస్థితులు, ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలు, లో వోల్టేజ్ ఇబ్బందులు, కొత్త కనెక్షన్ల మంజూరు, విద్యుత్ అంతరాయాల నివారణపై చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం. సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా విద్యుత్ అధికారులు సమన్వయంతో పనిచేయాలి హెచ్చరించారు

## చిన్నారిపై హత్యాచారం 65 ఏండ్ల వృద్ధుడికి మరణశిక్ష



పుణె : మూడేండ్ల చిన్నారిపై అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో వృద్ధుడికి పుణె స్పెషల్ కోర్టు మరణశిక్ష విధించింది. సమాజంలో ప్రతి ఒక్కరినీ కలిచివేసే కేసు ఇది అని పుణె సెషన్స్ కోర్టు జడ్జి ఎస్ఆర్ సలుంఖే తెలిపారు. పుణెలోని నస్రాపూర్ గ్రామంలో మే1న ఈ దారుణం జరిగింది. గ్రామానికి చెందిన భీమ్‌రావు కుంబ్లే ఓ మూడేండ్ల చిన్నారికి అప్పుడే పుట్టిన దూడను చూపిస్తానంటూ తీసుకెళ్లాడు.

ఎవరూ లేని పశువుల పాకలోకి తీసుకెళ్లి చిన్నారిపై అత్యాచారం చేశాడు. ఆ తర్వాత బండరాయితో కొట్టి దారుణంగా చంపేశాడు. తల్లిదండ్రులు పాప కోసం వెతకగా విగతజీవిగా కనిపించింది. భీమ్‌రావు పాపను ఎత్తుకెళ్తున్నట్టు సీసీ ఫుటేజీలో కనిపించింది. ఈ కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది.

## దేశం గర్వించే రాజధాని నగరంగా అమరావతి

### హైదరాబాద్ ప్లస్‌గా అమరావతి నిర్మాణం జరగాలి

### రాజధాని నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలి

### ప్రారంభానికి ప్రధాని మోడీకి ఆహ్వానం

### నిర్మాణ సంస్థలతో సిఎం చంద్రబాబు సవిక్ష

అమరావతి,జూన29(వార్త వేదిక సూర్య):

యావత్ దేశం గర్వించే రాజధాని నగరంగా అమరావతిని నిర్మిస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్ ప్లస్‌గా అమరావతి నిర్మాణం జరగాలని అన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ నగర నిర్మాణంలో కాంట్రాక్టు సంస్థలు కూడా భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు. రాజధాని నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అమరావతిలో నిర్మాణ పనుల పురోగతిపై సచివాలయంలో కాంట్రాక్టు సంస్థలతో సీఎం సవిక్ష నిర్వహించారు. నిర్దేశిత గడువు కంటే ముందే నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం రూ.50,999 కోట్ల విలువైన పనులు కాంట్రాక్టు సంస్థలకు అప్పగించామని అధికారులు వివరించారు. హౌసింగ్, ట్రంక్ ఇన్ ఫ్రా, ఎల్పీఎస్ ఇన్ ఫ్రా, సహా అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్ల లాంటి ఐకానిక్ భవనాల నిర్మాణ ప్రాజెక్టులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పనులు వేగంగా చేసేందుకు అవసరమైన మానవ వనరులు, యంత్రాలు ఇతర సామాగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం 26,924 మంది కార్మికులు, 5140కి పైగా భారీ యంత్రాలు నిర్మాణ పనుల్లో నిమగ్నమైనట్టు మంత్రి నారాయణ సీఎంకు వివరించారు. నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకమ లేకుండా కొండవీటి వాగు, పాలవాగు ప్రవాహాలు సజావుగా సాగేందుకు వీలుగా వాటిని వెడల్పు చేస్తున్నామని మంత్రి తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం.. భవిష్యత్ నగరంగా నిర్మిస్తు?న్న అమరావతి నిర్మాణంలో పని చేశామన్న బ్రాండ్ ను కాంట్రాక్టర్లు సంపాదించేలా పనులు చేపట్టాలని సూచించారు. కొందరు వ్యక్తులు కావాలని లిటిగెంట్లుగా మారి రాజధాని పనుల్ని అడ్డుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారని.. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లాలని సీఎం స్పష్టం చేశారు. కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల నివాసాలు, రహదారులు, మౌలిక సదుపాయాలతో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్ల నిర్మాణాలపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దేశవ్యాప్తంగా వివిధ పుణ్య క్షేత్రాలు, నదుల నుంచి పవిత్రమైన మట్టి, నీళ్లు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని పునీతం చేశామని.. గత పాలకులు ఐదేళ్ల పాటు రాజధాని నిర్మాణాన్ని ఆపేశారని సీఎం అన్నారు. గడచిన రెండేళు గా అమరావతి నిర్మాణాన్ని మళ్లీ గాడిలో పెట్టామన్నారు. అత్యుత్తమ నివాసయోగ్య నగరంగా నిర్మాణం చేస్తున్న అమరావతిలో భాగస్వాములం అయ్యామన్న ఆలోచనతో కాంట్రాక్టు సంస్థలు పనిచేయాలని సీఎం సూచించారు. పనులు పూర్తి అయ్యాక రాజధాని నిర్మాణాల ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తామని సీఎం తెలిపారు. నిర్మాణ పనుల వేగంతో పాటు నాణ్యత పై కూడా ఎక్కడా రాజీ లేకుండా చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ భవనాలు ఐకానిక్ నిర్మాణాలుగా ఉండాలని పేర్కొన్నారు. అమరావతికి పేరు తెచ్చేలా ఈ భవనాలను నిర్మించాలన్నారు. రాజధాని నిర్మాణంలో చిన్న ఇబ్బందులు కూడా లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ రెండు నెలలకు ఒకసారి నిర్మాణాల పురోగతిపై సవిక్షిస్తానని సీఎం స్పష్టం చేశారు. ఎల్ అండ్ టీ, షాపూర్ జీ పల్లోంజి, మెగా ఇంజినీరింగ్, ఎన్సీసీ, బీఎసఆర్, కేఎంవీ సహా వేర్వేరు కాంట్రాక్టు సంస్థలు చేపట్టిన పనులకు సంబంధించిన అంశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా సంస్థల ప్రతినిధులకు సీఎం దిశా నిర్దేశం చేశారు.

# నగరంలో స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

### వచ్చే అసెంబ్లీకి ఇప్పటి నుంచే కసరత్తు

### పార్టీ శ్రేణులకు కిషన్ రెడ్డి పిలుపు

హైదరాబాద్,జూన29(వార్త వేదిక సూర్య):

మనమందరం ఇప్పటి నుంచే ఎన్నికలకు సమాయత్తం కావాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న మడు కార్పొరేషన్ ఎన్నికలతో పాటు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఈ రోజు నుంచే క్షేత్రస్థాయిలో పని ప్రారంభించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్యమని కిషన్ రెడ్డి పునరుద్ఘాటించారు. రానున్న ట్రై-కార్పొరేషన్ ఎన్నికల్లో మడింటికి మడు స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే ప్రజల్లో తిరగాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి బాధ్యతగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్ నగరం ప్రస్తుతం మజ్లిస్ పార్టీ కబంధ హస్తాల్లో చిక్కుకుందని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో ఏ అధికారులు ఉండాలో, ఎవరు ఎక్కడ పని చేయాలో సెక్రటేరియట్ నుండి కాకుండా దారుసలాం నుండి వచ్చే ఆదేశాలే నిర్ణయిస్తున్నా యని మండిపడ్డారు. ఈ దారుణమైన పరిస్థితి మారాలంటే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాల్సిందేనని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు గతంలో బీఆరఎస్‌కు పదేళ్లు అవకాశం ఇచ్చారని, కానీ కాంగ్రెస్, బీఆరఎస్ రెండు పార్టీలు కూడా ప్రజలను మోసం చేసి మజ్లిస్ పార్టీకే కొమ్ముకాశాయని ధ్వజమెత్తారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీకి 50 శాతం స్థానాలు అందించి మోదీ ప్రభుత్వానికి అండగా నిలిచారని, అదే నమ్మకంతో రాష్ట్రంలోనూ మార్పు కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. నగరంలో,రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న 'సర' పక్రియపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మజ్లిస్ పార్టీ వైఖరిని కిషన్ రెడ్డి తీవ్రంగా తప్పుపట్టారు. సర్ వస్తుందంటే మజ్లిస్ పార్టీ ఎందుకు అంతగా భయపడుతోంది? పాతబస్తీలో అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు, ఇతర అక్రమ వలసదారుల ఓట్లు ఎక్కడ తొలగిపోతాయోనని వారికి



వణుకు పుడుతోందని ఎద్దేవా చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల విద నమ్మకం లేకపోవడం శోచనీయమన్నారు. ఈ పక్రియలో పనిచేసేది కేంద్ర అధికారులు కాదు, తెలంగాణ ఉద్యోగులేనని గుర్తుచేశారు. గత 2002 లో ఇలాంటి సర్వే జరిగినప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ భాగస్వామ్యమే ఉందని, నాడు లేని భయం ఈ రోజు ఎందుకు అని నిలదీశారు. పశ్చిమ బెంగాల్‌లో ఒకప్పుడు అక్రమ వలసదారులు మనవాళ్లపై అరాచకాలు చేశారని, కానీ అక్కడ బీజేపీ పట్టు సాధించాక వారంతా తోకముడిచి బంగ్లాదేశ్ పారిపోతున్నారని వివరించారు. నగర రక్షణ కోసం 'సర' లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, దీనిని అడ్డుకోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరిత ప్రచారాలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి హెచ్చరించారు. ఒకవేళ వి ఓటు హైదరాబాద్‌లో ఉంటే గ్రామాల్లో రేషన్ కార్డులు, పింఛన్లు పోతాయంటూ కాంగ్రెస్ నాయకులు అమాయక ప్రజలను బెదిరిస్తున్నారు. ఓటు హక్కుకు, సంక్షేమ పథకాలకు ఎలాంటి సంబంధం ఉండదు. దీనివల్ల ఎవరి కార్డులు కట్ అవ్వవని ప్రజలకు భరోసా ఇచ్చారు. కార్యకర్తలంతా బీఎలఓలతో కలిసి తిరిగి ప్రజల ఓటు హక్కును కాపాడాలని సూచించారు.

# ఘనంగా సీషెల్స్ 50వ స్వాతంత్య్ర దినోత్సవం



### ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ

విక్టోరియా,జూన29(వార్త వేదిక సూర్య): భారత్-సీషెల్స్ మధ్య ఉన్న చిరకాల స్నేహబంధానికి అద్దం పట్టేలా సీషెల్స్ 50వ స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా జరుగుతోంది. మడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా సీషెల్స్‌కు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ జాతీయ దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమవారం భారత ఆర్మీ, నౌకాదళ దళాలు కవాతు నిర్వహించగా.. వారికి గౌరవ సూచకంగా ప్రధాని మోదీ లేచి నిలబడటం కార్యక్రమానికి విశేషంగా నిలిచింది. రాజధాని విక్టోరియాలో నిర్వహించిన గో-డలెన్ జూబ్లీ పరేడ్‌లో భారత ఆర్మీకి చెందిన అస్సాం రెజిమెంట్ సైనికులు, భారత నౌకాదళానికి చెందిన సిబ్బంది కవాతు నిర్వహించి ఆకట్టుకున్నారు. ముఖ్యంగా అస్సాం రెజిమెంట్ జవాన్లు తమ ప్రసిద్ధ రెజిమెంటల్ గీతం 'బద్లు రామ్ కా బదన' ఆలపిస్తూ మార్చ్ చేయడం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో భారత నౌకాదళానికి చెందిన అత్యాధునిక స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎనఎస్ తార్కష్, స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ఐఎనఎస్ ఇక్షాక్ సర్వే నౌకలూ పాల్గొన్నాయి. దీంతో ఇరు దేశాల మధ్య రక్షణ సహకారం మరింత బలపడుతున్న సంకేతాలు స్పష్టం అయ్యాయి. ఈ సందర్భంగా భారత నౌకాదళం స్పందించింది. సీషెల్స్ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవాల్లో ఐఎనఎస్ తార్కష్, ఐఎనఎస్ ఇక్షాక్ నౌకలు, భారత నౌకాదళ బ్యాండ్, మార్చింగ్ కంటింజెంట్ పాల్గొన్నాయని తెలిపింది. ఇది భారత్-సీషెల్స్ సముద్ర సహకారానికి ప్రతీకని పేర్కొంది. మరోవైపు, ఈ వేడుకల అనంతరం ప్రధాని మోదీ కూడా ఎక్స్‌లో స్పందించారు. ఈ సందర్భంగా సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ ఆతిథ్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 'అస్సాం రెజిమెంట్, భారత నౌకాదళ దళాలు సీషెల్స్ జాతీయ దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం ఇరు దేశాల మధ్య ఉన్న చిరస్థాయి స్నేహానికి మరో నిదర్శనం' అని ప్రధాని పేర్కొన్నారు. కాగా, ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన' లభించింది. దీనిని ఆ దేశ ప్రధాని ప్యాట్రిక్ హెర్మినీ.. భారత ప్రధానికి అందజేశారు.

## రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏఈ..!

అశ్వరావుపేట: నీటిపారుదల శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న లట్చుబుక్త శ్రీనివాస రావు అవినీతి నిరోధక అధికారులకు దొరికాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట సబ్ డివిజన్-1 నీటిపారుదల శాఖలో ఏఈగా ఉన్న శ్రీనివాస రావు సోమవారం రైతు నుంచి రూ.2లక్షల లంచం తీసుకుంటూ పట్టుపడ్డాడు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు అతడిని ఏసీబీ బృందం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది.

తమ వ్యవసాయ భూమి పక్కనే ఉన్న దొంతికుంట ట్యాంక్ నుంచి మట్టి తీసుకెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని బాధితుడు ఏఈ శ్రీనివాసరావును కోరాడు. అందుకు అతడు రూ.2 లక్షలు లంచం డిమాండ్ చేశాడు. దాంతో, సదరు వ్యక్తి అవినీతి నిరోధక శాఖకు ఫిర్యాదు చేశాడు. అతడి ఫిర్యాదుతో మాటు వేసిన ఏసీబీ అధికారులు సోమవారం శ్రీనివాసరావు రూ.2 లక్షలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. అనంతరం అరెస్ట్ చేసి వరంగల్ జడ్జి ముందు హాజరుపరిచారు.

## గ్రావిణాభివృద్దిలో ఎపి ముందంజ

### కితాబునిచ్చిన శివరాజ్ సింగ్ చౌహాన్

న్యూఢిల్లీ,జూన29(వార్త వేదిక సూర్య):




గ్రావిణాభివృద్ధిశాఖకు సంబంధించిన పలు కార్యక్రమాల అమలు అంశంలో ఏపీ పనితీరును కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రశంసించారు. దిల్లీలో నిర్వహించిన రాష్ట్రాల గ్రావిణాభివృద్ధి శాఖ మంత్రులు, అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వీబీ-జీరామ్‌జీ రాష్ట్ర నోటిఫికేషన్ పూర్తి చేసిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందన్నారు. జూలై 2న తిరుపతి జిల్లా నుంచి వీబీ-జీరామ్‌జీ ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు. పీఎం గ్రామ సడక్ యోజన నాణ్యతలో దేశంలో అత్యుత్తమ రాష్ట్రాల్లో ఏపీ స్థానం దక్కించుకుందని చెప్పారు. గ్రావిణాభివృద్ధిలో రాష్ట్రాల సమన్వయంతోనే వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యమన్నారు. పీఎంజీఎస్‌వైలో ఆమోదం పొందిన కొన్ని రహదారి పనులకు త్వరగా కాంట్రాక్టులకు ఇవ్వాలని శివరాజ్‌సింగ్ చౌహాన్ సూచించారు.

# సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కరించాలి

### కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ రిలే నిరాహారదీక్షలు

భద్రాద్రి కొత్తగూడెం,జూన29(వార్త వేదిక సూర్య): సింగరేణి అధికారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ దీక్షలు జూలై 13 వరకు కొనసాగనున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. రానున్న రోజుల్లో వివిధ విభాగాలకు చెందిన అధికారులు దశలవారీగా దీక్షలను కొనసాగించనున్నట్లు సంఘం ప్రకటించింది. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. సింగరేణి అధికారులకు న్యాయమైన హక్కులు లభించే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. కోల్ ఇండియా అధికారులకు అమలు చేస్తున్న విధానాలను సింగరేణి అధికారులకు కూడా వర్తింపజేయాలని కోరారు. కోల్ ఇండియా తరహాలో సింగరేణి అధికారులకు పే అప్‌గ్రేడేషన్ అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న పీఆర్పీ బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు. కోల్ ఇండియా అధికారులతో సమానంగా అలవెన్సులు, ఇతర సర్వీస్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. సింగరేణికి రావాల్సిన బకాయిలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలన్నారు. సింగరేణి యాజమాన్యం, సంబంధిత ప్రభుత్వాలు అధికారుల న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపాలని సంఘ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి జీఎం స్టాఫ్ ఆఫీసర్ గోవిందరావు, సిఎంఓఏఐ కొత్తగూడెం ఏరియా అధ్యక్షుడు, వీకే సీఎం పీఓ నరసింహరావు, ఏరియా ఇంజినీర్ వి.రామకృష్ణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వరరావు, క్వాలిటీ మేనేజర్ సత్యనారాయణ రాజు, ఎస్టేట్ ఆఫీసర్ తౌరియా, ఏఎస్‌వో అభిలాష్‌తో పాటు పలువురు అధికారులు హాజరై సంఘీభావం ప్రకటించారు. మొదటి రోజు రిలే నిరాహార దీక్షలో డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజినీర్ ఉపేందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యశస్వి, డిప్యూటీ మేనేజర్ భరత్ చంద్ర, డిప్యూటీ మేనేజర్ మౌనిక, సీనియర్ అండర్ మేనేజర్ గాయత్రి, అండర్ మేనేజర్ వి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# 12 వ బెటాలియన్ అన్నేపర్తి లో ఘనంగా ఇంటర్ కంపెనీ స్పోర్ట్స్ మీట్-2026

**నల్లగొండ బ్యూరో, జూన్ 29 (వార్తా వేదిక సూర్య ):** 12 వ బెటాలియన్ అన్నేపర్తిలో ఘనంగా ఇంటర్ కంపెనీ స్పోర్ట్స్ మీట్--2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమాండెంట్ కె. వీరయ్య హాజరై క్రీడా వేడుకలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలు మరియు జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతి సిబ్బంది క్రీడల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను కనబరచాలని సూచించారు. ప్రారంభ కార్యక్రమం లో అధికారులు, అడిషనల్ కమాండెంట్ యల్. నాగేశ్వరరావు అసిస్టెంట్ కమాండెంట్లు నర్సింగ్ వెంకన్న,కె. మహేందర్ ఏవో దయాకర్,యూనిట్ హాస్పిటల్ డాక్టర్ నితిన్ గౌతమ్ ఆర్ ఐ లు, ఆర్ ఎస్సై లు, మినిస్టోరీయల్ స్టాఫ్ం, కంపెనీ కమాండర్లు, శిక్షకులు, బెటాలియన్ సిబ్బంది పాల్గొని క్రీడాకారులను అభినందించారు. ఈ క్రీడా పోటీలు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం కొనసాగి, విజేతలకు ముగింపు కార్యక్రమం లో బహుమతులు ప్రదానం చేయబడతాయి.






# విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన



**మోత్కూరు, జూన్ 29 (వార్త వేదిక సూర్య):** స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో, యూనిసెఫ్, మహిత చైల్డ్ రైట్స్ ఫర్ అలయన్స్ ప్రాజెక్ట్‌లో భాగంగా సోమవారం మోత్కూర్ సాంఘిక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల (బాలుర)లో 'గుడ్ హెల్త్ అండ్ వెల్‌బీయింగ్' అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగమైన ఎస్‌డీజీ-3 (మంచి ఆరోగ్యం--సంక్షేమం)పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా స్కోప్ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య మాట్లాడుతూ, కౌమారదశలో వచ్చే మార్పులు,పౌష్టికాహారం ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక ఆరోగ్యం, క్రీడలు, తగిన నిద్ర, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండడం వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. చిన్న వయసు నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించుకోవాలని సూచించారు.చైల్డ్ రైట్స్ ఫర్ అలయన్స్ ప్రాజెక్ట్ ద్వారా ప్రతి బిడ్డకు ఆరోగ్యకరమైన జీవనం అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా బాల్య వివాహాల నిర్మూలనకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమానికి పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు ఎం .వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్. సారంగపాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదల



**రామన్నపేట ,(వార్తా వేదిక సూర్య) జూన్ 29 :** చేనేత సహకార సంఘాల ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర సహకార సంఘం నోటిఫికేషన్ విడుదల చేయగా సోమవారం స్థానిక కాటన్ చేనేత సహకార సంఘంలో ఎన్నికల అధికారి కే సురేష్ షెడ్యూల్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం అధ్యక్షులు జెల్ల వెంకటేష్ కు ధ్రువీకరించిన ఓటర్ జాబితాను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై రెండు నుండి నాలుగు వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, జూలై ఐదున నామినేషన్ల పరిశీలన, ఆరున నామినేషన్ల ఉపసంహరణ తుది జాబితా ప్రకటించడంతోపాటు గుర్తుల కేటాయింపు ఉంటుందన్నారు. జూలై 10న పోలింగ్ ఉంటుందని, మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. తుది ప్రకటన తర్వాత మూడు రోజుల్లోపు కార్యవర్గ ఏర్పాటు ఉంటుందన్నారు. మొత్తం తొమ్మిది డైరెక్టర్లలలో ఏడు జనరల్, 2 మహిళలకు ఉంటాయన్నారు. నామినేషన్ ఫీజు 750 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ అభ్యర్థి స్వయంగా ప్రతిపాదితులతో వచ్చి ఎన్నికల అధికారికి ఇవ్వాలని సూచించారు. ఈ షెడ్యూల్ ను తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, గ్రామపంచాయతీ కార్యాలయాలలో కూడా ప్రదర్శనకు పెట్టడం అయిందని, ఓటర్లు ఓటర్ జాబితాను పరిశీలించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంగం ఉపాధ్యక్షులు పెండం వేణు, కార్యదర్శి దొంత నాగరాజు, వనం నరసింహ, పెండెం బాహన ఋషి, గంజి అశోక్, కైరం కొండ నాగభూషణ్, తదితరులు పాల్గొన్నారు

# జగదీశ్వర్ రెడ్డి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ దిష్టిబొమ్మను దహనం



**నల్గొండ టౌన్ , జూన్ 29 ,వార్త వేదిక సూర్య :** , ఈరోజు నల్గొండ పట్టణంలోని ఎన్జీ కాలేజీ ఎదుట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్గొండ అంజి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.. ఈ సందర్భంగా నల్గొండ అంజి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిపై చర్చించకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి అంశాలపై చర్చించకుండా, వ్యక్తిగత విమర్శలు చేస్తూ డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దమ్ముంటే నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలు ఇప్పటివరకు ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు వివరించాలని సవాల్ విసిరారు. అలాగే గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై తాము ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని నల్గొండ అంజి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జయచందన్, నరేందర్ రెడ్డి, వర్కల అంబేద్కర్, బన్నీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి



**యాదాద్రి భువనగిరి/వార్తా వేదిక సూర్య:-** తెలంగాణ ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కళాకారుల సమస్యల కోసం కలెక్టర్ ను కలవడం జరిగింది ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళాకారుల గుర్తింపు కార్డు మీ సేవలో అప్లికేషన్ అప్లై చేసి కలెక్టరేట్లో డిబిఆర్ ను మేడం సంతకాల గురించి పెండింగ్లో ఉన్నాయి ఇవి వెంటనే సంతకాలు పెట్టి కళాకారులకు గుర్తింపు కార్డులు వచ్చేతట్టు ప్రభుత్వం కళాకారుల పైన చెడ్డ చూపాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్ తెలంగాణ ప్రజానాట్యమండాలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ కళాకారులతో కలిసి కలెక్టర్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కే శ్రీనివాస్, చెక్క వెంకటేష్ మాట్లాడుతూ నెలలుగా అవుతుంది కళాకారులు కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నారు కళాకారులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అదేవిధంగా గుర్తింపు కార్డు ఇవ్వాలని కళాకారులకు పెన్షన్ మంజూరు చేయాలని ఇందిరమ్మ ఇల్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేణుక సంతోష్ నరసమ్మ భాగ్యలక్ష్మి సుధా కోలాట కళాకారులు పాల్గొనడం జరిగింది.

# సీఎం మాటలు ప్రజలు గమనిస్తున్నారు

**- మార్కెట్ మాజీ చైర్మన్ యాకూబ్ రెడ్డి**

**మోత్కూరు, జూన్ 29 ( వార్త వేదిక సూర్య):** తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి నల్లగొండ సభలో ఎంత చిల్లర మాటలు మాట్లాడాడో తెలంగాణ ప్రజలుగమనిస్తున్నారని మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి అన్నారు.సోమవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి బాగు చేస్తానన్న మూసీనది కంపుకన్న ఆయన నోటి కంపుతో ప్రజలు ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఒక వీధిరౌడీలా తొక్కుతా నరుకుతాఅని మాట్లాడటం విచారకరమన్నారు. తెలంగాణఉద్యమనాయకుడు ఉమ్మడినల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రధాత మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పై ముఖ్యమంత్రి వాడిన బాషాను చూసి కుక్కలే సిగ్గుపడుతున్నాయన్నారు. సీఎం మాటలకు ఆయన పార్టీ నాయకులు చప్పట్లు కొట్టారేమోగాని మీ బాషా మారకపోతే తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుందని హెచ్చరించారు. మీ కాంగ్రెస్ పార్టీ నల్లగొండజిల్లా అధ్యక్షుడుని, మంత్రిని ఒకటి చేయలేక పోయారన్నారు. పక్క నియోజకవర్గం ఎమ్మెల్యే సభకు రాకపోయే సరికి ఏం మాట్లాడాలో అర్థంగాక పిచ్చిపట్టినట్లు బీ ఆర్ ఎస్ నాయకుడిని తిడితే అంతకు పదిరేట్లు తాము తిట్టగలమన్నారు. కేసీఆర్, బీ ఆర్.ఎస్ అంటే నీకెంతభయమో నీమాటల్లో కమిపించిందన్నారు. మీరిస్తానన్న ఆరు గ్యారింటీలు అమలుచేయమని నిలదీస్తారని ప్రజల మనసును మార్చటానికే బి.ఆర్.ఎస్.ను తిట్టడమేన్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి తన భాష మార్చుకోవాలని సూచించారు.

# నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**మోత్కూరు, జూన్ 29 ( వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మోత్కూరు పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలను అమ్ముతున్న ఆయా యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షులు గుమ్మిడెల్లి పరశురాములు కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రజావాణిలో ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా అర్హతలేని ఉపాధ్యాయులను నియమించుకొని విద్యార్థుల వద్ద ఇష్టారాజంగా ఫీజులు మోసం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఇక్కడ ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు పరశురాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆ సంఘం ముఖ్య సలహాదారులు బోయినపల్లి అనిల్ కుమార్ ఉన్నారు.

# కందుల సాగు వైపు రైతులు మొగ్గు చూపాలి

**మోత్కూరు, జూన్ 29 ( వార్త వేదిక సూర్య):** ఈ ఖరీఫ్‌లో వర్షపాతం అస్థిరంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ నీటితో సాగు చేయగలిగే కందుల పంట సాగు వైపు మొగ్గు చూపాలని మండల వ్యవసాయ అధికారి వడ్డేమాన్ కీర్తి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అనాజిపురం రైతు వేదిక వద్ద పి. ఆర్.జి -176 రకం సబ్సిడీ కందుల విత్తనాలు 187 సంచులు (4ఎస్త్ర)ఒక్కో బ్యాగ్ కు రూ. 400/- రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులకు మొదటి ప్రాధాన్యత క్రమంలో విత్తనాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. . ఆసక్తి గల రైతులు త్వరగా సంప్రదించి సబ్సిడీ విత్తనాలను పొందాలని కోరారు.రైతు భరోసా పథకానికి కొత్త దరఖాస్తుల స్వీకరణ, బ్యాంకు ఖాతా వివరాల సవరణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. అర్హులైన రైతులు తమ సమీప వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ ) సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకొని ఐ డి తప్పక పొందాలన్నారు.రైతులు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని, వ్యవసాయ శాఖ సూచనలను అనుసరించి లాభదాయకమైన సాగు చేపట్టాలని కోరారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

మంగళవారం
జూన్ 30, 2026
సంపుటి : 2, సంచిక : 41

Follow:




# ఘనంగా ఎం.ఎ.కే.ఫైసల్ జన్మదిన వేడుకలు



**సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య జూన్ 29:** టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఎ.కే. ఫైసల్ వేడుకలను సంగారెడ్డిలోని ఐబీలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ, మూడు దశాబ్దాలకు పైగా జర్నలిజంలో సేవలందించి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఎ.కే. ఫైసల్ జన్మదిన వేడుకలను సంగారెడ్డిలోని ఐబీలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డికి చెందిన ఫైసల్ మూడు దశాబ్దాలకు పైగా జర్నలిజంలో ఉన్నారని, అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రస్తుతం బాధ్యత నిర్వహిస్తున్నారని జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అన్నారు. యూనియన్ ద్వారా జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడుతున్నారని ఈ సందర్భంగా చెప్పారు. మున్ముందు కూడా ఫైసల్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఫైసల్ కేక్ కట్ చేశారు. పలువురు జర్నలిస్టులు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కూడా ఫైసల్ కు శాలువా కప్పి సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య సంఘ భవనాల నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ శంకుస్థాపన



**నల్గొండ టౌన్ , జూన్ 29, వార్తా వేదిక సూర్య :** ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారతకు మహిళా సంఘాలు ఎంతో కీలకమని అన్నారు. మహిళా సమాఖ్య భవనాలు మహిళల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు మరియు స్వయం ఉపాధి కార్యకలాపాలకు కేంద్రాలుగా ఉపయోగపడతాయని తెలిపారు.



గ్రామీణ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘ సభ్యులు, అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.




# మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి పై సమీక్ష సమావేశం





**నల్లగొండ బ్యూరో, జూన్ 29 (వార్తా వేదిక సూర్య ) :** నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల స్థితిగతులు, లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాలు, నిర్మాణ సామగ్రి సరఫరా, పనుల వేగవంతంపై అధికారులతో సమీక్షించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో గ్రామాలు, పట్టణాల్లో విద్యుత్ సరఫరా పరిస్థితులు, ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలు, లో వోల్టేజ్ ఇబ్బందులు, కొత్త కనెక్షన్ల మంజూరు, విద్యుత్ అంతరాయాల నివారణపై చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..

"ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం. సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి కావాలి. విద్యుత్ సేవల్లో నిర్లక్ష్యం సహించబోము" అని హెచ్చరించారు.

## ఎంతో ఆశపడ్డ నల్లగొండ ప్రజలకు

# మరోసారి మొండిచెయ్యి చూపారు!

- **మాజీ శాసనసభ్యులుకంచర్ల భూపాల్ రెడ్డి నివాసంలో నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి**

**నల్గొండ టౌన్, జూన్ 29 . వార్తా వేదిక సూర్య :** ముఖ్యమంత్రి నేటి మీ నల్లగొండ పర్యటన.. దేనికొరకు? వందలాదిమంది కార్యకర్తలను నాయకులను నిర్బంధించి, చివరికి మీ పార్టీ కార్యకర్తలను నాయకులను కూడా అరెస్టు చేయించి ప్రజలకు ఏమి మెసేజ్ పంపారు. మీరిచ్చిన హామీలు నెరవేర్చ లేక.. స్వేచ్ఛగా సభలలో పాల్గొనలేని మీరు...పర్యటనలు చేయలేని మీరు.. ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని మీ భయాన్ని ప్రజలకు తెలియజేశారు. వందల కోట్ల రూపాయల ఖర్చు చేసి మేము పూర్తిచేసిన మెడికల్ కళాశాల ప్రారంభానికి మొదటిసారి వచ్చారు,కనీసం సారైనా..కెసిఆర్ వలే మీరు కూడా నల్లగొండ కు వేల కోట్ల రూపాయలు ప్యాకేజీ ప్రకటిస్తారని ప్రజలెంతో ఆశించారు.. మిగిలింది శుష్క ప్రియాలు శూన్య హస్తాలు. నేటి మీ పర్యటన కూడా శూన్య హస్తం. అసలు నల్లగొండకు సంబంధం లేని మీ హ్యామ్ రోడ్ల శంకుస్థాపన మంత్రి కోమటిరెడ్డి జిమ్మిక్కు.. ఎక్కడ తన మంత్రి పదవి ఊడిపోతుందోనని భయంతో... ఏర్పాటు చేసిన కార్యక్రమం. 10 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి విచ్చలవిడిగా ఖర్చు చేసిన ఈ సభ వల్ల ఎవరికి ఉపయోగం..

ప్రభుత్వ ఉద్యోగులకు, టార్గెట్ పెట్టి, బలవంతంగా మహిళా సంఘాలను సభకు రప్పించారు గతంలో మీరు కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్ ను రద్దయిన వెయ్యి రూపాయల నోటు అన్నారు మర్చిపోయారా

**హ్యామ్ రోడ్ల పేరుతో పెద్ద ఎత్తున..**

కమిషన్ లు దండుకునేందుకే..

కనీసం మా నియోజకవర్గంలో కెసిఆర్ కు ప్రభుత్వంలో నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెచ్చినటువంటి ముషంపల్లి ,నర్సింగ్ బట్ల, రోడ్లను ఇప్పటివరకు కూడా పూర్తి చేయకుండా కలయాపన చేస్తున్నారు అన్నారు. సీఎం మీ పర్యటనతో తమకేదో లాభం జరుగుతుందని ప్రజల ఆశించారు. వృద్ధులకు 4000 పెన్షన్ ప్రకటిస్తారని... వికలాంగులకు 6000 ఇస్తారని.. మహిళలకు 2500 పెన్షన్ ప్రకటిస్తారని.. అర్హులైన మహిళలకు స్కూటీలు అందిస్తారని. రైతులకు ఎకరా 15 వేల రైతు భరోసా.. కౌలు రైతులకు 15 వేల ఆర్థిక సహాయం... అందరు రైతులకు రెండు లక్షల రుణమాఫీ.. యాప్ లేని యూరియా.....

తదితర మేనిఫెస్టోలోని హామీలు నల్లగొండ వేదిక నుండి ప్రకటిస్తారని ఎంతో ఆశించారు

నేను బహిరంగ లేఖలో ప్రస్తావించిన అంశాలపై మీ స్పందన ఉంటుందని ఆశించాం

నేను లేవనెత్తిన అంశాలను మీరు ప్రస్తావించకపోవడం ప్రజా సమస్యల పట్ల మీ వైఖరిని తెలియజేస్తుంది. అవినీతిమయమైన నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పై.. చర్యలు ప్రకటించకపోవడంపై నల్లగొండ ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. తమ పర్యటన మొత్తం. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన పదవిని కాపాడుకోవడానికి, నల్లగొండ ప్రజలను మరోసారి, అబద్ధపు హామీలతో... మభ్యపెట్టడానికి ఉపయోగపడింది తప్ప ప్రజలకు దీని వల్ల ఏమాత్రం ఉపయోగం లేదు మీ ప్రభుత్వం పట్ల నల్లగొండ ప్రజలే కాదు, యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు మీరిచ్చిన హామీలు నెరవేర్చలేకపోవడంతో తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు సమయం కోసం వేచి చూస్తున్నారరు. మీకు తగిన బుద్ధి చెప్పటం ఖాయం ---ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బడుపుల శంకర్, మాజీ ఎంపీపీ ,జెడ్పిటిసి, నారబోయిన బిక్షం, మాజీ జెడ్పిటిసి తుమ్మల లింగస్వామి, మాజీ సర్పంచులు కోట్ల జయపాల్ రెడ్డి, ఎలుక శ్రీనివాస్ రెడ్డి, గుండెబోయిన జంగయ్య, నారబోయిన నరసింహ, అల్లి వెంకన్న, దండంపల్లి సర్పంచ్ మల్లె బోయిన బుచ్చిరాజు, మండల నాయకులు పాల్గొనడం జరిగింది.



# మోత్కూరు చేనేత సహకార సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**మోత్కూరు, జూన్ 29 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు చేనేత సహకార సంఘానికి ఎన్నికల నోటిఫికేషన్ సోమవారం స్థానిక చేనేత సహకార సంఘ భవనంలో చేనేత సహకార సంఘ ఎన్నికల నోటిఫికేషన్ ఎన్నికల అధికారి సయ్యద్ సుజాత్ అలీ విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 2,3,4 తేదీలలో నామినేషన్ ప్రక్రియ జులై 5 ఉపసంహరణ జులై 6న గుర్తులు కేటాయించి జులై 10వ ఎన్నికలు నిర్వహించి, అదే రోజు ఓట్ల లెక్కింపు ఉ ంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట



మోత్కూరు చేనేత సహకార సంఘం అధ్యక్షులు జల్లి రాములు సంఘం మేనేజర్ వేముల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**